విలేకరులు కావలెను
ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక
ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే ఉదయం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999

మెట్రో ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక
సంపుటి : 01 సంచిక : 26 వెల: 3/-

గురువారం 09 జూలై 2026 SIMULTANEOUSLY PUBLISHED FROM TELANGANA, ANDRAPRADESH, BENGALURU, MUMBAI, CHENNAI, KERALA, PATNA, KOLKATA & DELHI www.metroudayam.com పేజీలు 12

# నేడు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి జెపి నడ్డా

**ఎయిమ్స్‌పై సమీక్షించనున్న మంత్రి**

హైదరాబాద్,జూలై8 కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా గురువారం తెలంగాణలో పర్యటించనున్నారు. పలు కార్యక్రమాలకు ఆయన హాజరుకానున్నారు. ఈ మేరకు నడ్డా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. గురువారం ఉదయం 10:55 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. మధ్యాహ్నం

➤ మిగతా 2వ పేజిలో..



# తాడిచెర్ల-2 కేటాయింపులపై తప్పుడు ప్రకటన

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తప్పుదోవ పట్టించే యత్నం
- 2013 లోనే సింగరేణికి అధికారికంగా కేటాయింపు
- మీడియా సమావేశంలో మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్,జూలై8: సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి కాలరీస్‌కు తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్‌ను తామే కొత్తగా కేటాయించామని, దానికి సంబంధించిన కొన్ని క్లియరెన్సులు ఇచ్చామని కేంద్ర పెద్దలు ప్రచారం చేసుకోవడంపై మండిపడ్డారు. వాస్తవాలను పూర్తిగా పక్కన పెట్టి, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వేరేలా చిత్రీకరించడం ఎంతమాత్రం కరెక్ట్ కాదని స్పష్టం చేశారు. తాడిచెర్ల-2 బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో 2013 లోనే సింగరేణి కాలరీస్‌కు అధికారికంగా కేటాయించిందని గుర్తుచేశారు. పైగా, గిరిజన

# ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధిలో ముందడుగు

- రూ.12 కోట్లతో నాగర్‌కర్నూల్ నూతన బస్ స్టేషన్‌కు శంకుస్థాపన
- నాగర్‌కర్నూల్-వనపర్తి మధ్య ఆర్టీసీ సర్వీసుల ప్రారంభం
- ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల బాటలోకి తీసుకొచ్చాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



నాగర్‌కర్నూల్,జూలై8 రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన ఆర్టీసీ బస్ స్టేషన్‌కు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మరో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం నాగర్‌కర్నూల్ నుంచి వనపర్తి వరకు కొత్తగా ప్రారంభించిన ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని కూడా మంత్రులు ప్రారంభించారు. అనంతరం ఉయ్యాలవాడ బీసీ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి, అక్కడి వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, టీజీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషకరమని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో ఇప్పటివరకు 320 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి, సుమారు రూ.11,371 కోట్ల మేర ప్రయాణ ఖర్చును ఆదా చేసుకున్నారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులు 55 రోజులపాటు సమ్మె చేయాల్సిన పరిస్థితులు ఏర్పడి, పలువురు ఆత్మహత్యలకు పాల్పడిన దురదృష్టకర పరిస్థితులను రాష్ట్రం చూసిందన్నారు. అయితే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో,

➤ మిగతా 2వ పేజిలో..

# చంద్రబాబు కోసమే గోదావరి నీళ్లు వదిలేస్తున్నారు



- చెరువుల ఎండిపోతున్నా నీళ్లు ఎత్తి పోయడం లేదు
- దేవాదుల ప్రాజెక్టు నుంచి కూడా నీళ్లు ఎత్తి పోయరా
- తుమ్మడిహట్టి వద్ద అనుమతులు అంటే ఆనాడే ఎందుకు కట్టలేదు
- క్రిమినల్ నెగ్లిజెన్స్‌కు పాల్పడిన మిమ్ములను ఉరితీసినా పాపం లేదు
- మీడియా సమావేశంలో ఫైర్ అయిన మాజీమంత్రి హరీష్ రావు

2

# గురుకుల విద్యార్థుల ఆరోగ్యం,భద్రతపై అప్రమత్తం

- వర్షాకాల నేపథ్యంలో ప్రత్యేక చర్యలు
- పారదర్శక అడ్మిషన్ల పక్రియ నిర్వహించాలి
- నాణ్యమైన బోధనకు పటిష్ట చర్యలు చేపట్టాలి
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



హైదరాబాద్,జూలై8:తెలంగాణ సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రత, నాణ్యమైన విద్యకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో తాగునీరు, వేడి నీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలపై ప్రత్యేక నిఘా పెట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో విద్యా సంస్థల్లో అడ్మిషన్ల పక్రియ, విద్యా నిర్వహణ, విద్యార్థుల సంక్షేమం, వర్షాకాల ఏర్పాట్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ... గురుకులాల్లో ప్రవేశాల పక్రియ పూర్తిస్థాయి పారదర్శకతతో, నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని ఆదేశించారు. అర్హులైన పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఎటువంటి

➤ మిగతా 2వ పేజిలో..



# ఎన్నికలు ఎప్పుడైనా వార్ వన్ సైడే

- ఇప్పటికే బిఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారు
- పేదల సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోంది
- జూరాల, నెట్టంపాడు ముంపు భూనిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
- జోగులాంబ జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

జోగులాంబ గద్వాల,జూలై8 ఎప్పుడు ఎన్నికల వచ్చినా వార్ వన్ సైడేనని మళ్ళీ అధికారంలోకి వచ్చేది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో జరిగిన

➤ మిగతా 2వ పేజిలో..

# ఇంకెన్నాళ్లు కాళేశ్వరంపై కట్టుకథలు

- నీళ్లు లేక రైతులు అవస్థలు పడుతుంటే చోద్యమా
- గోదావరి నీళ్లు ఎత్తిపోయడమే శరణ్యం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,జూలై8 ఒకపక్క నీళ్లు లేక పల్లెల్లో రైతన్నల కన్నీళ్లు పెట్టుకుంటుంటే.. మరోపక్క మేడిగడ్డ కాడ లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా కిందకు పోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంలో నీరో చక్రవర్తిని మించిపోయి సర్కారు తమాషా చూస్తున్నదని మండిపడ్డారు. కేసీఆర్ మీద కక్షతో రైతన్నలకు శిక్ష వేయడం తగునా అని నిలదీశారు. ఎల్‌నినో పడగ విప్పుతుంటే..ముప్పు ముంచుకొస్తుంటే ఇంకా రాక్షస రాజకీయ క్రీడలు ఆడుతూ కూర్చుంటారా? ఇంకెన్నాళ్లు కాళేశ్వరం మీద దుష్ప్రచారాలు చేస్తూ కాలక్షేపం చేస్తారు? ముఖ్యమంత్రికి రైతు ముఖ్యమా? రాజకీయం ముఖ్యమా?

➤ మిగతా 2వ పేజిలో..

# గోద్రెజ్ ఆధ్వర్యంలో సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్

- ఖమ్మం జిల్లాలో ఏర్పాటుపై సిఎంతో చర్చలు
- రేవంత్‌తో భేటీ అయిన గోద్రెజ్ ప్రతినిధులు



హైదరాబాద్,జూలై8 తెలంగాణలోనే మొట్టమొదటి ప్రైవేట్ సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ త్వరలో ప్రారంభం కానుంది. కమ్మం జిల్లాలో ఏర్పాటు కానున్న దీనిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్( కార్పొరేట్ వ్యవహారాలు) రాకేశ్‌స్వామి, గోద్రెజ్ అగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగతో నియోగి బుధవారం కలిశారు. గోద్రెజ్ ఆగ్రోవెట్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపైన ముఖ్యమంత్రికి నివేదిక అందజేశారు. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపైన సీఎం చర్చించారు. ఖమ్మం జిల్లాలో రూ.300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 700 మందికి పైగా ఉపాధి లభించనుంది. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, నర్సరీ, ఆర్ అండ్ డీ కేంద్రం, సీడ్ గా÷-డ్గ÷న్ ఏర్పాటు కోసం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం

➤ మిగతా 2వ పేజిలో..

మెట్రో ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం
09.07.2026

## ఇంకెన్నాళ్లు కాళేశ్వరంపై కట్టుకథలు

అని మండిపడ్డారు. మీ పగలు.. ప్రతీకారాలు ప్రతిపక్షం మీద తీర్చుకోండి, అన్నంపెట్టే రైతును మాత్రం ఆగం చేయకండి అని హితవు పలికారు. కాళేశ్వరంలో నిండుగా నీళ్లు పారుతున్నా మీ పొలాలను ఎండబెతున్న కాంగ్రెస్ కర్కశ పాలన తీరును ప్రశ్నించండి అని తెలంగాణ రైతన్నలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎక్కడా చుక్కనీళ్లు లేని కాలంలోనూ.. కాళేశ్వరమే ప్రాణెశ్వరమై కాపాడుతుందని అర్థం చేసుకోవాలన్నారు.వానల్లేక.. ఎవుసం జరగక అన్నదాత అల్లాడుతుంటే ప్రభుత్వానికి పాపం అనిపించడం లేదా? కాళేశ్వరం దగ్గర పరవళ్లు తొక్కుతున్న గోదావరి జలాలను ఎత్తిపోసి..గోస తీర్చాలన్న సోయి కలగట్లేదా? అని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. లోటు వర్షపాతంతో నాట్లు పడట్లేదు.. విత్తనాలు వేయట్లేదు.. పంటలు సాగుచేసే పరిస్థితి లేదని అన్నారు. ప్రభుత్వమేమో ఏమీ పట్టించుకోకుండా దున్నపోతు మీద వానపడ్డట్టే వ్యవహరిస్తున్నదని తెలిపారు. కన్నెపల్లి పంప్ హౌజ్ మోటర్లను నడిపించి.. కరువు రాకుండా కాపాడు కోవాలన్న బుద్ధి ఎందుకు లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## నేడు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి జెపి నడ్డా

12 గంటలకు బీబీనగర్ ఎయిమ్స్‌కు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 1:30 గంటల వరకు ఎయిమ్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. 2:45 నుంచి బీబీనగర్ ఎయిమ్స్ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి బయల్దేరనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లనున్నారు. రేపు మధ్యాహ్నం 3:30 నుంచి 5 గంటల వరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో నడ్డా కీలక సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 5:10 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి తాజ్ డెక్కన్‌కు వెళ్లనున్నారు. సాయంత్రం 5:30 నుంచి 7 గంటల వరకు తాజ్ డెక్కన్‌లో మేధావులతో సమావేశం కానున్నారు. తాజ్ డెక్కన్ నుంచి 7:10 నిమిషాలకు బయలుదేరి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌నకు వెళ్లనున్నారు. రాత్రి 9 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీకి జేపీ నడ్డా వెళ్లనున్నారు.

## చంద్రబాబు కోసమే గోదావరి నీళ్లు వదిలేస్తున్నారు

హైదరాబాద్,జూలై8:గోదావరిలో నీళ్లు ఉన్నా ఎత్తిపోయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ కిందకి వస్తుందని.. మిమ్మల్ని ఉరి తీసినా తప్పు లేదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఫైర్ అయ్యారు. గురువు చంద్రబాబుకు దక్షిణ చెల్లించడానికే గోదావరి నీళ్లను వదిలేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించేందుకే సీఎం రేవంత్ రెడ్డి నీటిని కిందకి వదులు తున్నాడన్నారు. ధర్మసాగర్, రామప్ప చెరువులు ఖాళీగా ఉంటే ఎందుకు నింపడం లేదన్నారు. కాళేశ్వరం కింద ప్రాజెక్టుల్లో నీళ్లు నింపి రైతులకు ఇవ్వాలని ఎందుకు అనుకోవడం లేదన్నారు. ఈ రోజు కూడా సమ్మక్క సాగర్ బ్యారేజీలో 1,08,000 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. దేవాదుల ప్రాజెక్టు అన్ని ఫేజులు కలిపి ఒక్కరోజులో 2,542 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయ వచ్చున్నారు. సాధారణంగా దేవాదుల మోటర్లు 71 మీటర్ల నీళ్లు ఉంటే పనిచేస్తాయి, కానీ ఇప్పుడు 75 మీటర్ల నీళ్లు ఉన్నాయి. అంటే నీళ్లు ఉండి కూడా కావాలని ఎత్తిపోయడంలేదని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టులో సగానికి పైగా మోటార్లు అసలు ఆన్ చేయలేదు.మీ నిర్లక్ష్యం వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 80శాతం చెరువులు ఎండిపోయి ఉన్నాయన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొద్దని నిపుణులు ఎక్కడా చెప్పలేదని.. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ నిర్మించేందుకు అనుకూలంగానే ఉందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు స్పష్టం చేశారు. మేడిగడ్డ నుండి 160టీఎంసీల నీళ్లు మిడ్ మానేరు తీసుకువెళ్లేందుకు పరిస్థితులు అనుకూలిస్తాయా లేదా అన్న దాని గురించి మా కమిటీ వేశారని రిటైర్డ్ ఇంజనీర్లు చెప్పారు. పీసీ ఘోష్ కమిషన్‌కు కూడా ఈ రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు అన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొచ్చు కానీ నేరుగా మిడ్ మానేరుకు నీరు తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆనాడు కమిటీ చెప్పింది.

కమిటీ సూచనల మేరకు నేరుగా నీళ్లు తరలించే ప్రతిపాదనను బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపసంహరించుకుందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ పీసీ ఘోష్ కమిషన్‌కు నివేదిక ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మేము చెప్పినట్టే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని అఫిడవిట్ రూపంలో పీసీ ఘోష్ కమిషన్‌కు రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ తెలిపింది. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ రిపోర్టు పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. మేడిగడ్డ దగ్గర చిన్న రబ్బర్ డ్యామ్ వేసి మోటార్లు ఆన్ చేసి కాళేశ్వరం నీళ్లు వాడుకోవచ్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంజనీర్లు ఒక రిపోర్ట్ ఇచ్చారని.. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీకు చిత్తశుద్ధి ఉంటే ఆ రిపోర్ట్ బయట పెట్టాలని హరీశ్ రావు సవాల్ విసిరారు. ఆ రిపోర్ట్ ఇచ్చిన వారం రోజుల్లోనే ట్రాన్స్‌ఫర్ చేసి పోస్టింగ్ ఇవ్వకుండా రిటైర్ చేశారు. మీకు కాళేశ్వరం అంటే అంత పగా, ప్రతీకారం ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెగిటివ్ మైండ్‌సెట్‌తో ఉన్నారని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయమంటే ఎన్‌డీఎస్‌ఏ సాకు చెబుతున్నారని.. మరి సమ్మక్క బ్యారేజీ మోటార్లు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ నిమిషానికి సమ్మక్క బ్యారేజీ దగ్గర లక్ష క్యూసెక్కుల ప్రవాహం ఉందని చెప్పుకొచ్చారు. గోదావరి నీళ్లు తీసుకోవాలన్న కనీస సోయి లేదని విరుచుకుపడ్డారు. చెరువులు నింపుకునే అవకాశం ఉన్నా.. నింపడం లేదన్నారు. దేవాదుల మోటార్లు పూర్తిస్థాయిలో నడపడం లేదని తెలిపారు. మోటార్లు ఆన్ చేయకుండా.. నీళ్లను దిగువకు వదులుతున్నారని అన్నారు. గురుదక్షిణగా తెలంగాణ నీటిని ఏపీకి వదులుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌ది నేరపూరిత నిర్లక్ష్యమని మాజీ మంత్రి విమర్శలు గుప్పించారు. నీళ్లు ఉండి కూడా లిఫ్ట్ చేయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ అంటూ వ్యాఖ్యానించారు. క్రిమినల్ నెగ్లిజెన్స్‌కు పాల్పడిన రేవంత్, ఉత్తమ్‌ను ఉరితీసినా తప్పులేదన్నారు. అబద్దానికి ప్యాంటు షర్ట్ వేస్తే సీఎం రేవంత్ అని.. అబద్దాల్లో ఆయనను మించినవారు లేరంటూ దుయ్యబట్టారు. నిన్నటి రేవంత్ ప్రసంగంలో సొల్లు తప్ప.. నిజం లేదని అన్నారు.

తుమ్మిడిహెట్టికి అనుమతులున్నాయని అబద్దాలు చెప్పారని.. అనుమతు లుంటే త్తటెడు మట్టి ఎందుకు తీయలేదని నిలదీశారు. 8 ఏళ్లు కేంద్రం, రాష్ట్రం, మహారాష్ట్రలో అధికారంలో ఉండి ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. పనులు చేయకుండా తుమ్మిడిహెట్టి పేరిట రూ. 2,328కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. నీటి పారుదల మంత్రిగా ఉత్తమ్, సీఎంగా రేవంత్ విఫలం అంటూ వ్యాఖ్యానించారు. 'తుమ్మిడిహెట్టికి మహారాష్ట్ర అనుమతి ఇచ్చి ఉంటే అగ్రిమెంట్ బయటపెట్టాలి. ఒప్పందం బయటపెడితే రాజీనామాకు సిద్ధం. లేకపోతే సీఎం రేవంత్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్ విసిరారు.

# తాడిచెర్ల-2 కేటాయింపులపై తప్పుడు ప్రకటన

ప్రాంతాలలో ఉండే బొగ్గు గనులను నిబంధనల ప్రకారం కేవలం ప్రభుత్వ కంపెనీలకు మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందని, అలాంటప్పుడు ఇప్పుడు కొత్తగా మీరేదో అలాట్ చేసినట్లు చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ -2 కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ వాస్తవాలు దాచిపెట్టి వేరేలా చిత్రీకరించడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం భట్టి మీడియాతో మాట్లాడుతూ.. 2013 సెప్టెంబర్ 16న ఈ కోల్ బ్లాక్‌ను ఆనాటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని గుర్తుచేశారు. ఇప్పుడు కొత్తగా కోల్ బ్లాక్ కేటాయించినట్లు చెప్పడం ఏంటని ప్రశ్నించారు. మైనింగ్ లీజుకు దరఖాస్తు చేస్తే ఇన్నాళ్లూ పెండింగ్‌లో పెట్టారని.. ఎమ్ఎమ్‌బీఆర్ యాక్ట్ రాకముందే ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించారని తెలిపారు. కేంద్ర మంత్రులను కలిసి చరిత్ర మొత్తం వివరించామని భట్టి అన్నారు. రాష్ట్రం నుంచి కొట్లాడి ఈ మైనింగ్ లీజుకు తెచ్చుకున్నామన్నారు. ట్రైబల్ ఏరియాలో ట్రైబల్స్ లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే పని చేయాలని.. ప్రైవేట్ కంపెనీలు పని చేయడానికి అవకాశం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సత్తుపల్లి బ్లాక్ 3, కోయగూడెం బ్లాక్3కు టెండర్ వేశారని అన్నారు. బీఆర్ఎస్ బినామీలు ఆక్షన్‌లో పొ్గని వాటిని దక్కించుకున్నారన్నారు. ఇన్నాళ్లూ సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ లీజుకు ఇవ్వకపోవడం వల్ల వేల కోట్ల నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. గోదావరి పరిసరాల్లోని కోల్ బ్లాక్స్ అన్నింటినీ సింగరేణికి కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. తాడిచెర్ల-2 బ్లాక్‌కు సంబంధించిన అసలు చరిత్రను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా ముందుంచారు. 2021 లోనే తాము మైనింగ్ లీజుకు సిద్ధమయ్యామని చెప్తూ సింగరేణి యాజమాన్యం కేంద్రానికి దరఖాస్తు చేసుకుందన్నారు. కానీ, ఆ మైనింగ్ లీజుకు ఆమోదం ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం నాన్చుతూ ఇప్పటి వరకు ్గ÷ళ్లను పెండింగ్‌లో పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కంపెనీకి లీజు ఇవ్వకుండా ఇలా ఆపడం సరికాదని తానే స్వయంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి కేంద్రంపై ఒత్తిడి తెచ్చామన్నారు. 2024 మార్చి లో అప్పటి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి, ఈ బ్లాక్‌కు సంబంధించిన పూర్వపరాలన్నింటినీ వివరించామని తెలిపారు. ఆ తర్వాత స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా వినతి పత్రం కూడా సమర్పించారని గుర్తుచేశారు. ఈ మైనింగ్ లీజు ఇవ్వకపోతే సింగరేణి సంస్థ తీవ్రంగా నష్టపోతుందనే వాస్తవాన్ని కేంద్రం ముందు ఉంచి, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పోరాడి ఆ అనుమతులు తెచ్చుకుందని స్పష్టం చేశారు. అదంతా దాచేసి, ఎప్పుడో ఉన్నదానికే తామే కేటాయించామని కేంద్రం ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ఎండగడుతూ.. 2022 లో కోయగూడెంలోని బ్లాక్-3 ని కేంద్రం వేలంలో పెట్టి, నిబంధనలకు విరుద్ధంగా ఒక ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. అలా ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చిన ఆ బ్లాక్.. అప్పటి నుంచి ఇప్పటి వరకు కనీసం ఓపెన్ కూడా కాలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి నిజంగానే సింగరేణి సంస్థకు మేలు చేయాలనే చిత్తశుద్ధి ఉంటే.. చట్టప్రకారం కోయగూడెం బ్లాక్-3 తో పాటు సత్తుపల్లి బ్లాక్-3 గనులను కూడా తక్షణమే సింగరేణికే అప్పగించాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని కనీసం వేలంలో కూడా పాల్గొననీయ కుండా నష్టం చేసిందని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్రం తన వైఖరి మార్చుకుని, గోదావరి పరిసర ప్రాంతాల్లో ఉన్న కోల్ బ్లాకులను, అలాగే తెలంగాణలోని అన్ని బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని కోరారు.

## ఎన్నికలు ఎప్పుడైనా వార్ వన్ సైడే

అన్నిఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడంతో పాటు, ప్రజా ప్రభుత్వానికి ప్రజల దీవెనలు అందించారన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ర్యాలంపాడు గ్రామంలో జరిగిన సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు మరియు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో సహచర మంత్రి వాకిటి శ్రీహరి , ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేసుకున్న లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపి వారికి ఆత్మీయ చిరు కానుకలను అందించడం జరిగింది. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత మంజూరు పత్రాలను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. గద్వాల జిల్లా ప్రజలు చూపించిన అభిమానం మరువలేనిదన్నారు. పేదల ఆత్మ గౌరవానికి చిహ్నం ఇందిరమ్మ ఇండ్లు. దశాబ్దాల పేదల సొంతింటి కలను ప్రజా ప్రభుత్వంలో సాకారం చేస్తోంది. కుల, మత, రాజకీయాలకతీతంగా పేదలైతే అయితే చాలు ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. జూరాల, నెట్టంపాడు ముంపు భూ నిర్వాసితులకు కూడ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం. రెవెన్యూ శాఖ పరిధిలోని గద్వాల జిల్లా కావాల్సిన ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాలను కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం.పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే ప్రజాప్రభుత్వం అని మంత్రి తెలిపారు.

## మహారాష్ట్ర వర్షాలతో గోదావరికి వరద

### పోలవరం వద్ద ఉధృతికి కొట్టుకు పోయిన పైపులు

పోలవరం,జూలై8: ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టు దగ్గర గోదావరి ఉధృతి పెరుగుతోంది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పోలవరం ప్రాజెక్టు దగ్గర గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ఈ క్రమంలో బుధవారం పోలవరం ప్రాజెక్టు పైపులు కొట్టుకుపోయాయి.పెరిగిన గోదావరి ఉధృతి కారణంగా పోలవరం ప్రాజెక్ట్ స్పిల్ వేలో ఉన్న మొత్తం 48 గేట్లను ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేశారు అధికారులు.

ఈ క్రమంలో నీటి ప్రవాహం కోసం వేసిన భారీ ఐరన్ తూర, ఐరన్ పైపులు వరద ఉధృతికి కొట్టుకు పోయాయి. స్పిల్ ఛానల్ కింద పనుల రవాణా కోసం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టి రోడ్డు కూడా పూర్తిగా కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రస్తుతానికి అందుబాటులో ఉన్న స్పిల్‌వే మీదుగా వెళ్లే రోడ్డు మార్గం గుండా రాకపోకలు కొనసాగుతున్నాయి. మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో పోలవరం ప్రాజెక్టు దగ్గర గోదావరి వరద పోటెత్తుతోంది. ఈ క్రమంలో పోలవరం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది.

మహారాష్ట్రతో పాటు ముంబై పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టు దగ్గర నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం పోలవరం స్పిల్వే దగ్గర నీటిమట్టం 26.69 మీటర్లకు చేరిందని తెలిపారు అధికారులు. ఎగువ కాపర్ డ్యామ్ దగ్గర నీటి మట్టం 26.80 మీటర్లుగా నమోదైందని తెలిపారు అధికారులు.

## గురుకుల విద్యార్థుల ఆరోగ్యం,భద్రతపై అప్రమత్తం

ఇబ్బందులు లేకుండా సకాలంలో సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత విద్యాసంవత్సరంతో పోలిస్తే ఈసారి అడ్మిషన్ల సంఖ్య పెరిగిందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, వసతి, తరగతి గదులు, బోధన సిబ్బంది, వంటశాలల సామర్థ్యాన్ని పెంచాలని మంత్రి సూచించారు. ఎక్కడైనా బోధన సిబ్బంది కొరత ఉంటే సంబంధిత జిల్లా కలెక్టర్ల అనుమతితో నిబంధనల ప్రకారం తాత్కాలిక నియామకాలు చేపట్టి బోధనకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. వర్షాకాలంలో వైరల్ జ్వరాలు, డెంగీ, మలేరియా, నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పు పెరుగుతుందని, ప్రతి గురుకులంలో ముందస్తు ఆరోగ్య ప్రణాళిక అమలు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థులకు అవసరమైన వేడి నీరు అందుబాటులో ఉంచాలని, తాగునీరు పరిశుభ్రంగా ఉండేలా నీటి ట్యాంకుల శుభ్రపరిచే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. నీటి నాణ్యతను పరీక్షించి, అవసరమైన చోట వాటర్ ప్యూర్గి÷ఫైయర్లు, క్లోరినేషన్, ఫిల్టరేషన్ సదుపాయాలను సమర్థంగా వినియోగించాలని చెప్పారు. బాలికల గురుకులాలు, హాస్టళ్లలో మరింత అప్రమత్తత అవసరమని మంత్రి పేర్కొన్నారు. టాయిలెట్లు, బాత్‌రూమ్‌లు ప్రతిరోజూ శుభ్రంగా, పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సానిటరీ న్యాప్‌కిన్ల అందుబాటు, డిస్పోజల్ యూనిట్లు, మహిళా ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, అవసరమైన చోట మహిళా కౌన్సెలర్ల సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ప్రతి గురుకులంలో ప్రాథమిక వైద్య సదుపాయాలు, అత్యవసర మందులు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉండాలని మంత్రి తెలిపారు. సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులతో సమన్వయం చేసుకుని విద్యార్థులకు నిరంతర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జ్వరం, వాంతులు, విరేచనాలు, చర్మవ్యాధులు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైతే చికిత్సకు పంపే విధంగా ఆరోగ్య ప్రోటోకాల్ అమలు చేయాలని సూచించారు. వంటశాలలు, డైనింగ్ హాళ్లు, నిల్వ గదుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. నాణ్యమైన కూరగాయలు, పాలు, గుడ్లు, ఇతర ఆహార పదార్థాల సరఫరా నిరంతరంగా జరిగేలా పర్యవేక్షించాలని, నిల్వ ఆహార పదార్థాల నాణ్యతను తరచుగా తనిఖీ చేయాలని చెప్పారు. విద్యార్థులకు పౌష్టికాహారం, సురక్షితమైన వసతి, ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం కల్పించడం సంస్థల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను దశలవారీగా విస్తరించేందుకు ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులకు పోటీ పరీక్షల శిక్షణ, ఉన్నత విద్యా అవకాశాలు మరింత చేరువయ్యేలా సీఓఈల విస్తరణకు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల వేతనాలు ప్రతి నెలా ఒకటో తేదీన జమయ్యేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. వేతనాల విడుదలలో జాప్యం లేకుండా ఆర్థిక, పరిపాలనా పక్రియలను ముందుగానే పూర్తి చేయాలని చెప్పారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేంద్ర బోయి, ట్రైబల్ వెల్ఫేర్ డిపా÷-టం÷-మెంట్ డైరెక్టర్ సంతోష్ ,తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సంస్థ కార్యదర్శికంభంపాటి శారద, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల అదనపు

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధిలో ముందడుగు

ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం కేవలం మూడు రోజుల్లో కార్మికుల సమస్యలను పరిష్కరించిందని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు. గత పదేళ్లలో ఒక్క కొత్త బస్సును కూడా కొనుగోలు చేయలేదని, ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ఆర్టీసీని ఆపరేషనల్ నష్టాల నుంచి లాభాల దిశగా తీసుకువచ్చామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని అమలు చేయడంతో పాటు బాండ్లు, డీఏలు విడుదల చేశామని, కారుణ్య నియామకాలు చేపట్టి కొత్త ఉద్యోగాల భర్తీ ప్రారంభించామని చెప్పారు. కొత్త బస్సుల కొనుగోలు కూడా కొనసాగుతోందన్నారు. గతంలో విధుల నుంచి తొలగించబడిన ఉద్యోగులను తిరిగి సేవల్లోకి తీసుకున్నామని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 10 వేల ఆర్టీసీ బస్సులు ప్రతిరోజూ సుమారు 30 లక్షల కిలోమీటర్లు ప్రయాణిస్తూ 65 లక్షల మంది ప్రయాణికులకు సేవలందిస్తున్నాయని మంత్రి వివరించారు. హైదరాబాద్ నగరంలో కొత్తగా 375 రూట్లలో బస్సులు నడుపుతూ ప్రతిరోజూ అదనంగా 7 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తున్నామని, అవసరమున్న ప్రాంతాల్లో మరిన్ని సర్వీసులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రతి అర్హ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తోందని, గతంలో రేషన్ కార్డుల కోసం ప్రజలు చెప్పులు అరిగేలా తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డులు జారీ చేసి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మహిళలకు చీరల పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందించడం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారిని సాధికారత దిశగా నడిపిస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో ప్రజల ఆకాంక్షల కోసం రాజీనామా చేసి పోరాటం చేసిన రోజుల్ని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ÷రిళిడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు ట్రాఫిక్, రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని మంత్రులు పిలుపునిచ్చారు. రవాణా శాఖ, పోలీసు శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు

## గోద్రెజ్ ఆధ్వర్యంలో సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్



గుబ్బగుర్తి గ్రామంలో 113.5 ఎకరాల భూమిని గోద్రేజ్ ఆగ్రోవెట్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయి ంచింది. సీడ్ గా÷-డ్గ÷న్ కోసం అదనంగా 35 నుంచి 40 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్నిఈ సంస్థ కోరింది. ప్రాసెసింగ్ మిల్ కోసం రోడ్డును విస్తరించాలని ముఖ్యమంత్రిని ఈ సంస్థ ప్రతినిధులు కోరారు. టీజీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

మెట్రో ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక



### నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం

# డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు మరువలేనివి

- **డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఆశయాలే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం**
- **టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

కూకట్ పల్లి, జులై 8 (మెట్రో ఉదయం)
దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని గాయత్రి నగర్ మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో, అల్లాపూర్ వాజిద్ పాషా ఆధ్వర్యంలో, కెపిహెచ్‌బి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో, ప్రశాంత్ నగర్ నాగార్జున, రమణ ఆధ్వర్యంలో, ఆంజనేయ నగర్ లో శంకర్ ఆధ్వర్యంలో ఆంప్రాంతాల్లో నిర్వహించిన జయంతి కార్యక్రమాలకు టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై డా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించి కోట్లాది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, జలయజ్ఞం, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ గృహాలు వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్ర ద్వారా డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి నిజమైన ప్రజానాయకుడిగా నిలిచారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని అన్నారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, మహానేత చూపిన బాటలోనే ప్రజాసేవ కొనసాగిస్తామని బండి రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించారు.



# ఆంధ్ర- తెలంగాణ రాధా - రంగా మిత్రమండలి ధర్మ సేవా సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నారాయణ జయప్రకాశ్ నియామకం



కూకట్ పల్లి, జులై 8 (మెట్రో ఉదయం)
ఆంధ్ర -తెలంగాణ రాధా-రంగా మిత్రమండలి ధర్మ సేవా సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించిన సంస్థ వ్యవస్థాపకులు పన్నాస పూర్ణచంద్రరావు (కాళ్లపాలెం బుజ్జి)కు నారాయణ జయప్రకాశ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రంగా అభిమానుల సేవలో అంకితభావంతో పనిచేస్తానని, సంస్థ అభివృద్ధికి తన వంతు కృషిని నిరంతరం కొనసాగిస్తానని పేర్కొన్నారు. అనంతరం ఆయన ఆర్కెపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు. ప్రజలకు, రంగా అభిమానులకు మరింత సేవ చేయాలని ఆర్కెపూడి గాంధీ సూచిస్తూ ఆశీర్వదించారు. అలాగే భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు వద్దేపల్లి రాజేశ్వర్ రావును కలిసి ఆయన ఆశీర్వాదాలు కూడా పొందారు. అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు, అభిమానులకు ఎల్లప్పుడూ సేవ చేయాలని ఆయన సూచించారు.
ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ కోశాధికారి రొక్కం శంకర్, తెలంగాణ మహిళా అధ్యక్షురాలు ద్రాక్ష వేణి, తెలంగాణ కార్యదర్శి దామెర్ల రామచంద్ర, శేరిలింగంపల్లి అధ్యక్షుడు సురేష్, నాగరాజన్, జిల్లెల దేవరాజులు, పార్థసారథి, రంగా అభిమానులు అల్లూరి రామ్ రాజ్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు నర్సింగ్ రావు, సాయి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నారాయణ జయప్రకాశ్ సంస్థ అభివృద్ధికి, ప్రజా సేవకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని మరోసారి పునరుద్ఘాటించారు.

# నార్సింగి అంగడి బంద్‌పై అధికారుల నిర్లక్ష్యమా..?



- **వారం రోజులైనా స్పందించని సంబంధిత**

**శాఖలు - గ్రామస్థుల్లో తీవ్ర అసంతృప్తి**

పాపన్నపేట జులై 8 మెట్రో ఉదయం ప్రతినిధి
పాపన్నపేట మండలం నార్సింగి గ్రామంలోని అంగడి గత వారం నుంచి బంద్ కావడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. రోజువారీ అవసరాల కోసం ఆధారపడే అంగడి మూసివేయబడటంతో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. సమస్య పరిష్కారంపై అధికారులు స్పందించకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. అంగడి ఎందుకు బంద్ అయింది? ఎప్పుడు తిరిగి ప్రారంభమవుతుంది? అనే అంశాలపై అధికారుల నుంచి ఇప్పటివరకు స్పష్టమైన ప్రకటన రాలేదని గ్రామస్థులు తెలిపారు. ఈ ఘటనపై గ్రామంలో పలు రకాల చర్చలు జరుగుతున్నప్పటికీ, వాటిపై అధికారిక ధృవీకరణ లేదు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, అంగడి బంద్‌కు గల కారణాలను వెల్లడించి, సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



అలాగే ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అంతక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

పాపన్నపేట జులై 8 మెట్రో ఉదయం ప్రతినిధి
పాపన్నపేట మండలం పాత లింగాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, చికోడ్ పిఎసిఎస్ చైర్మన్ సిద్ధం శెట్టి దత్తు తండ్రి సంగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి బుధవారం పాత లింగాయపల్లి గ్రామానికి చేరుకొని సంగయ్య అంత్యక్రియల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా దత్తు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని పేర్కొంటూ, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వీరి వెంట పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కొత్తపల్లి జగన్, పాపన్నపేట పిఎసిఎస్ చైర్మన్ మల్లేశం, రామతీర్థం సర్పంచ్ సాయిరెడ్డి, మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్, నవీన్ గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సొంగ దుర్గయ్య, వెంకటేశం, బాబా గౌడ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులున్నారు.



## జూదం ఆడుతున్న ఆరుగురు అరెస్టు...



పాపన్నపేట, జూలై 08:(తెలంగాణ పత్రిక)
మండల పరిధి నార్సింగి శివారులోని సేవాలాల్ ఆలయ సమీపంలో జూదం ఆడుతున్న ఆరుగురిని బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఆయన కథనం ప్రకారం వివరాలు....మండల పరిధి నార్సింగి శివారులోని సేవాలాల్ ఆలయ సమీపంలో పలువురు జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో పోలీసులు తనిఖీలు నిర్వహించగా జూదం ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి రూ.5,450నగదు, ఆరు ఫోన్లు, ఐదు బైక్ లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.మండలంలో ఎక్కడైనా జూదం ఆడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## బడుగు, బలహీన వర్గాలకు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలు మరువలేనివి

- **పాపి రెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి**





కూకట్ పల్లి, జూలై 8 (మెట్రో ఉదయం)
నిరుపేదలకు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఆయన నిలిచిపోయారని పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. మహానేత, దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా తెట్టెబావి ఆనంద్ ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డినగర్, వెంకటేశ్వర నగర్ డివిజన్ లో గల వైయస్సార్ విగ్రహానికి శ్యామల వైఎస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి, కారుమూరి వెంకట్ రెడ్డి, వైఎస్ఆర్పిపి అధికార ప్రతినిధి రాజీవ్, వైఎస్ఆర్పిపి అధికార ప్రతినిధి పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.చంద్ర రెడ్డి, ఆస్బెస్టాస్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేష్, సెంట్ ఆంటోనీ స్కూల్ ప్రిన్సిపల్ జీవన్ ప్రసాద్, కె.రమణా రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరై వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ స్కూల్ ప్రీతం, ప్రసాద్ రావు, ప్రమోద్, ఆంజనేయులు, లక్ష్మణ్, విక్కీ, సునీల్, ఇర్మియ, లక్ష్మి మనమ్మ, సులోచన, నర్సింగ్ రావు తదితరులు పాల్గొని వైస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

## కాప్రాలో అక్రమ ఫ్రూట్ వైన్ దందా బట్టబయలు

- **ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు.. 377.7 లీటర్ల వైన్, 502 బాటిళ్లు స్వాధీనం - నిందితుడు అరెస్ట్**



కాప్రా, జూలై 8 (మెట్రో ఉదయం):
మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ టాస్క్ ఫోర్స్ (డీటీఎఫ్) అధికారులు కాప్రా పరిధిలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో అక్రమంగా ఫ్రూట్ వైన్ తయారు చేసి విక్రయిస్తున్న వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకొచ్చారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన మెరుపు దాడుల్లో భారీ మొత్తంలో అక్రమంగా తయారు చేసిన ఫ్రూట్ వైన్‌ను స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేశారు. ఎక్సైజ్ అధికారుల వివరాల ప్రకారం, నేరేడ్‌మెట్‌కు చెందిన ఆంథోనీ పీటర్ (65) ఎలాంటి చట్టబద్ధ అనుమతులు లేకుండా కాప్రా ప్రాంతంలో వివిధ రకాల పండ్లతో ఫ్రూట్ వైన్ తయారు చేసి ఒక్కో బాటిల్‌ను రూ.300 చొప్పున విక్రయిస్తున్నట్లు గుర్తించారు. దాడుల్లో మొత్తం 377.7 లీటర్ల అక్రమ ఫ్రూట్ వైన్‌తో పాటు 502 బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ద్రాక్ష, అనాసపండు, జామ, మునంబి, సపోటా, అరటి, తమలపాకు తదితర ఏడు రకాల పదార్థాలతో కిణ్వ ప్రక్రియ ద్వారా ఈ వైన్‌ను తయారు చేసినట్లు అధికారులు తెలిపారు. వైన్ తయారీకి ఉపయోగించిన పరికరాలు, ఇతర సామగ్రిని కూడా పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడు ఆంథోనీ పీటర్‌ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు నిమిత్తం కాప్రా ఎక్సైజ్ స్టేషన్ అధికారులకు అప్పగించినట్లు వెల్లడించారు. అనుమతులు లేకుండా మద్యం లేదా వైన్ తయారీ, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ అధికారులు హెచ్చరించారు. అక్రమ మద్యం తయారీ లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే ఎక్సైజ్ శాఖకు తెలియజేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## 10న విద్యాసంస్థల బంద్

- **ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు బంద్‌కు పూర్తి సహకారం అందించాలి**
- **ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర చాకలి పాపయ్య**



పాపన్నపేట: విద్యార్థుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 10న విద్యాసంస్థల బందుకు పులుపునిచ్చినట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర చాకలి పాపయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ బంద్‌కు ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు పూర్తి సహకారం అందించి విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని, విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేసారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. నాణ్యమైన, ఉచిత విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే తదితర డిమాండ్లతో ఈ నెల 10న విద్యాసంస్థల బందుకు పిలుపునిచ్చినట్లు తెలిపారు.

## గోపాలపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం



సికింద్రాబాద్, జులై 08 (మెట్రోఉదయం)
మల్కాజిగిరి కమిషనరేట్ పోలీసు కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ జోన్-1 డీసీపీ కనకాల రాహుల్ రెడ్డి, ఐపీఎస్ మార్గదర్శకత్వంలో, మల్కాజిగిరి ట్రాఫిక్ డివిజన్ (ఏబుల్-2) ఏసీపీ పి. సుబ్బయ్య పర్యవేక్షణలో గోపాలపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పోలీసు సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యం, భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో మొత్తం 127 మంది పోలీసు సిబ్బంది ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయి పరీక్షలు, ఈసీజీ పరీక్షలు, ఎముకలు - కీళ్ల (ఆర్థోపెడిక్) వైద్య సలహాలు, దంత పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరం విజయవంతానికి రెటినోవా ఫౌండేషన్ కంటి వైద్య సేవలు, శ్రీకర హాస్పిటల్ సాధారణ ఆరోగ్య పరీక్షలు, స్కై ఫిట్ ఫిజియోథెరపీ ఆర్థోపెడిక్ సేవలు, పద్మ సాయి డెంటల్ దంత వైద్య సేవలను అందించి విశేష సహకారం అందజేశారు. గోపాలపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఎం. రవికుమార్ తోపాటు పోలీసు సిబ్బంది శిబిరంలో చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యూరియా యాప్‌లో మొబైల్ లింక్‌కు ప్రత్యేక శిబిరం ఏవో సాయికిరణ్

- **మహమ్మద్ షాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నేడు ఉదయం 9 గంటల నుంచి సేవలు**
- **పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్‌తో రావాలని సూచన**



దౌల్తాబాద్, జులై 8 (మెట్రో ఉదయం):
మహ్మద్ షాపూర్ గ్రామ రైతులకు యూరియా పంపిణీ ప్రక్రియను సులభతరం చేసేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక మొబైల్ లింకింగ్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి సాయికిరణ్ తెలిపారు. యూరియా యాప్‌లో ఇప్పటివరకు మొబైల్ నంబర్ లింక్ కాని రైతులకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. నేడు ఉదయం 9 గంటల నుంచి మహ్మద్ షాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మొబైల్ నంబర్ లింకింగ్ ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులు తప్పనిసరిగా పట్టాదారు పాస్‌బుక్‌తో పాటు ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ ఫోన్ తీసుకొని శిబిరానికి హాజరుకావాలని సూచించారు. యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి సాయికిరణ్ కోరారు.

## ఓణీల వేడుక - పంచకట్టు వేడుకలో పాల్గొన్న మీడియా మిత్రులు



చింతకాని, జులై 8 మెట్రో ఉదయం
చింతకాని మండల కేంద్రంలో ప్రముఖ ల్యాబ్ టెక్నీషియన్ ఉ ప్రజా దర్బార్ న్యూస్ రిపోర్టర్ గడ్డం విజయ్- శ్రీ హేమలత దంపతుల కుమార్తె లహరి ఓణీల వేడుక, కుమారుడు రాఘవ పంచ కట్టు వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన చింతకాని మీడియా మిత్రులు. ఈ కార్యక్రమంలో... జొన్నలగడ్డ మల్లేశ్వరి, శెట్టి సురేష్, కాశీబోయిన రామారావు, వేర్పుల కోటి, గండారపు రామారావు, గుడిది పిచ్చయ్య, వెన్నబోయిన సురేందర్, అంబటి శాంతయ్య, అనిల్ కుమార్ వెర్పుల, తదితరులు. పాలుగోన్నారు.

# హాస్పిటల్‌కు మోక్షం ఎప్పుడో ?





- **ప్రజల ప్రాణాలతో చెలగాటం... శిథిలావస్థలో పాపన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి.!**
- **శిథిలావస్థలో పాపన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి..!**
- **కూలిపోతుందేమోనన్న భయంతో రోగులు**
- **ప్రాణాలను పణంగా పెట్టి నిధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది**
- **కొత్త భవనం నిర్మించాలంటూ ప్రజలు విజ్ఞప్తి**

పాపన్నపేట, జులై 8 మెట్రో ఉదయం ప్రతినిధి
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన పాపన్నపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పీ హె చ్ సి) ప్రస్తుతం శిథిలావస్థలోకి చేరి ప్రమాదకరంగా మారింది ఎప్పుడు ఏ క్షణంలో పైకప్పు హెచ్చులు ఊడిపడి ప్రమాదం సంభవిస్తుందో అన్న భయంతో రోగులు, వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రిలోకి అడుగు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది ఆసుపత్రి భవనం గోడలన్నీ పగుళ్లతో నిండిపోయాయి. పై కప్పు పూర్తిగా దెబ్బతిని వర్షం పడిన ప్రతిసారి నీరు కారుతోంది. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. చికిత్స కోసం వచ్చే గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. వైద్యం కోసం వచ్చిన రోగులు ఆసుపత్రిలోనే భయపడే పరిస్థితి ఉండడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండడంతో దోమలు, దుర్వాసన పెరిగి అంటూ వ్యాధులు వ్యాపించే ప్రమాదం కూడా నెలకొంది. ఒకవైపు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ఆసుపత్రి మరోవైపు ఆరోగ్య సమస్యలకు కేంద్రంగా మారుతోందని గ్రామస్తులు అంటున్నారు. ఇద్దరు వైద్యులు ఉండాల్సిన ఈ ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం ఒక్క వైద్యుడే సేవలందిస్తున్నారు. నర్సింగ్, ఇతర సిబ్బంది కొరత కూడా తీవ్రంగా ఉంది. తక్కువమంది సిబ్బందితో వేలాదిమంది ప్రజలకు వైద్య సేవలు అందించడం కష్టసాధ్యంగా మారిందని తెలుస్తోంది. అయినప్పటికీ అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందిస్తున్నారు. స్థానిక ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లిన శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రధాన విజ్ఞప్తి. పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి





వెంటనే కొత్త భవనం నిర్మించాలి. శిథిలావస్థలో ఉన్న ప్రస్తుత భవనాన్ని వినియోగం నుంచి తొలగించి రోగుల భద్రతకు చర్యలు తీసుకోవాలి. ఇద్దరు వైద్యులతో పాటు అవసరమైన అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ఆసుపత్రి ఆవరణలో పారిశుద్ధ్యన్ని మెరుగపరచి వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు చేపట్టాలి. రోగుల ప్రాణాల కంటే విలువైనది మరొకటి లేదు. అధికారులు ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి పాపన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునీకరించి ప్రజలకు సురక్షితమైన నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొండ నాలుకకు మందు పెడితే ఉన్న నాలుక ఊడినట్లు అన్న చందంగా వీబీ జీరాంజీ పథకం ఉన్నది

- **మాజీ ఎమ్మెల్సీ, మాజీ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు**

ఎల్ బీ నగర్, మెట్రో ఉదయం, ప్రతినిధి, జులై 08:
కొండ నాలుకకు మందు పెడితే ఉన్న నాలుక ఊడినట్లు అన్నచందంగా వీబీ జీరాంజీ పథకం ఉన్నదని మాజీ ఎమ్మెల్సీ, మాజీ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ఎద్దేవా చేశారు. బుధవారం మన్సూరాబాద్ లో ఉన్న ఆయన నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ గతంలో వామపక్షాల చొరవతో యుడిఎఫ్ ప్రభుత్వం తెచ్చిన చట్టం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) దాంతో కోట్లాదిమందికి ఉపాధి తో పాటు కొనుగోలు శక్తి పెరిగిందని ఆయన గుర్తు చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చెక్ డ్యాముల నిర్మాణం, చెరువుల తవ్వకం, మట్టి తవ్వకం లాంటివి చేస్తూ గ్రామ ప్రజలు ఉపాధి పొందేవారని, ప్రజామోదం పొందిన గత చట్టాన్ని అమలు కాకుండా ఇటీవల బీజేపీ ప్రభుత్వం తెచ్చిన వీ బీ జీరాంజీ చట్టాన్ని అమలు కోసం కేంద్రం నిరంకుశంగా రాష్ట్రాలపై రుద్దుతుంది.

రాష్ట్రాలైన పాత చట్టాలు అమలు చేయకుండా ఉంటే కటిక నిరుపేదలకు ఉపాధి లభించకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది మన రాష్ట్రంలో 21 కోట్ల పని దినాలు ఉంటే కేవలం ఏడు కోట్ల పని దినాలు మాత్రమే వినియోగించుకున్నారని కేంద్ర ప్రభుత్వం సాకు చూపుతూ వచ్చే ఏడాది ఉపాధి పని దినాలు మరింత తగ్గిపోతాయని తెలుస్తుంది. గతంలో ఎల్డిఎఫ్ ఉన్నప్పుడు కేరళ అసెంబ్లీలో కేంద్ర విధానాన్ని రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వం పాత విధానాన్ని కొనసాగించాలని కేరళ అసెంబ్లీలో ప్రతిపాదనలు పంపారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వాళ్ళ మేనిఫెస్టోలో 120 రోజుల పని దినాలు 400 రూపాయల కూలీతో ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని అమలుచేస్తామని పెట్టారు. ఇటీవల జరిగిన క్యాబినెట్ మీటింగ్లో కేంద్రం తెచ్చిన వీబీ జీ రాం జీ పథకం అమలు చేస్తాం కానీ పేరు మార్చిన దానిపై సుప్రీంకోర్టు పోతామని అనడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో ఉపాధి పథకంలో 90 శాతం కేంద్రం నుండి నిధులు వచ్చేవని, 10% రాష్ట్రప్రభుత్వం భరించేదని, ఈ నూతన



చట్టంలో కేంద్రం 60 శాతం ఇస్తే రాష్ట్రం 40% భరించాలి అది కూడా ముందు రాష్ట్రం చెల్లిస్తేనే ఆ తర్వాత కేంద్రం మిగతా వాటిని చెల్లిస్తది. దీంతో కూలి పని దినాలు తగ్గి పూర్తిగా ఈ పథకం నీరు గారే ప్రయత్నం జరుగుతున్నదని ఆయన గుర్తు చేశారు. గత ఏడాది మన రాష్ట్రం 121కోట్ల బడ్జెట్ ప్రవేశపెడితే ఈ ఏడాది 95 వేల కోట్లకు తగ్గించారు. దీంతో 26లక్షల కోట్లు తగ్గింది. మన రాష్ట్ర బడ్జెట్ తగ్గింది. 100 రోజుల పని దినాలు 120 రోజులు చేశారు. అసలే బడ్జెట్ లేదు నూతన పథకానికి 40 శాతం నిధులు ఎలా కేటాయిస్తారో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉపాధి కూలీలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో 64 గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలో కలిశాయి. ఏడు సంవత్సరాల క్రితం 16 మేజర్ గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలో కలిశాయి. ఫ్యూచర్ సిటీలో 56 గ్రామాలు విలీనమయ్యాయి. మొత్తం 120 గ్రామాలు నగర పరిధిలో ఉండడంతో ప్రస్తుతం అక్కడ ఉన్న ప్రజలకు గ్రామీణ వాతావరణం అలాగే కొనసాగడం వారికి పని దొరకపోవడంతో చాలామంది వలస బాట పడుతున్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం పునరాలోచన చేసి పాత ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని దానిని మున్సిపాలిటీల్లో కూడా అమలు చేయాలని సిపిఎం తరపున డిమాండ్ చేస్తున్నట్లు ఆయన హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన చట్టాన్ని అమలు చేస్తే 126 గ్రామపంచాయతీ ప్రజలకు ఉపాధి దొరక్క వలసభాట పట్టే ప్రమాదం ఉందని ఆయన ముందుగానే హెచ్చరిస్తూ ప్రభుత్వానికి సూచించారు.

# కన్నతల్లిని హత్య చేసిన కుమారుడికి జీవిత ఖైదు

- **జీవిత ఖైదుతో పాటు రూ.5 వేల జరిమానా విధించిన జిల్లా న్యాయస్థానం**
- **శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని అభినందించిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**

మెదక్ జూలై 8 మెట్రో ఉదయం ప్రతినిధి
కన్నతల్లిని హత్య చేసిన కేసులో నిందితుడికి జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.5,000 జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. ఈ కేసు వివరాల్లోకి వెళితే, టేక్మాల్ మండలం ఎల్పుగొండ గ్రామానికి చెందిన మోహన్ గారి సుదర్శన్ మద్యానికి బానిసై తరచూ తన భార్యను వేధించేవాడు. దీంతో ఆమె తన పుట్టింటికి వెళ్లిపోయింది. అనంతరం సుదర్శన్ తన తల్లి సత్యమ్మ వద్దకు వెళ్లి డబ్బులు కావాలని మద్యం మత్తులో తరచూ గొడవపడుతూ, దుర్భాషలాడుతూ, దాడులకు పాల్పడేవాడు. అలాగే తన భార్యను తిరిగి తీసుకురావాలని తల్లితో



తరచూ వివాదానికి దిగేవాడు. ఈ క్రమంలో 08-11-2025 అర్ధరాత్రి మద్యం మత్తులో తల్లితో మరోసారి గొడవపడి, కర్రతో ఆమె తలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలపాలైన సత్యమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు టేక్మాల్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ కృష్ణ కేసు నమోదు చేశారు. అనంతరం దర్యాప్తు అధికారి (ఐఓ) అల్లాదుర్గ్ సీఐ రేణుక శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాధారాలు సేకరించి దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిపై చార్జిషీట్ దాఖలు చేశారు. కేసులో సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి నీలిమ నిందితుడు మోహన్ గారి సుదర్శన్‌కు జీవిత ఖైదుతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ సమర్థవంతమైన వాదనలు వినిపించగా, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ కృష్ణ సమన్వయంతో పనిచేశారు. ఈ కేసులో తక్కువ సమయంలో దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు లైజన్ అధికారులు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

### ముఖ్యమైన సమాచారం

# ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి ఆదేశాలు

- **శాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్లు, పారాగ్లైడర్లు, రిమోట్ కంట్రోల్డ్ మైక్రో లైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల వినియోగంపై నిషేధాజ్ఞలు**



రంగారెడ్డి జిల్లా(మెట్రో ఉదయం, 08-07-2026): ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర పర్యటన నేపథ్యంలో ప్రజా భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్, భారతీయ నాగరిక సురక్షా సంహిత (BNSS) సెక్షన్-163 ప్రకారం షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 09-07-2026 తేదీన డ్రోన్లు, పారాగ్లైడర్లు, రిమోట్ కంట్రోల్డ్ మైక్రో-లైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని మీడియా కు తెలిపారు. ప్రస్తుతం ఉగ్రవాద, సంఘవ్యతిరేక శక్తులు రిమోట్ కంట్రోల్డ్ డ్రోన్లు, పారాగ్లైడర్లు, మైక్రో-లైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను దుర్వినియోగం చేసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో, ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణతో పాటు శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషనర్ తెలిపారు.

**ముఖ్యాంశాలు:**

09-07-2026వ తేదీన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్లు, పారాగ్లైడర్లు, రిమోట్ కంట్రోల్డ్ మైక్రో-లైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల ఎగరవేత పూర్తిగా నిషేధించబడింది. ఇందులో ముఖ్యంగా ఉత్తర్వులుదీచూా సెక్షన్-163 కింద జారీ చేయబడ్డాయన్నారు ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర పర్యటన సందర్భంగా భద్రతా చర్యల్లో భాగంగా ఈ నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయన్నారు.

ఈ ఉత్తర్వులను ఉల్లంఘించే వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజలు,, ఫోటోగ్రాఫర్లు, ఈవెంట్ నిర్వాహకులు, మీడియా ప్రతినిధులు, డ్రోన్ ఆపరేటర్లు ఈ నిషేధాజ్ఞలను తప్పనిసరిగా పాటించాలని ఫ్యూచర్ సిటీ పోలీసులు విజ్ఞప్తి చేశారు..

### సీజనల్ వ్యాధుల నివారణపై

# వైద్యాధికారులకు సమీక్షా సమావేశం

- **హాజరైన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణ కుమారి.**

రంగారెడ్డి జిల్లా(మెట్రో ఉదయం,జులై 08): రంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో నేడు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణ కుమారి అధ్యక్షతన జిల్లాలోని వైద్యాధికారులతో సీజనల్ వ్యాధుల నివారణ, నియంత్రణ మరియు ముందస్తు సన్నద్ధతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. స్వర్ణ కుమారి మాట్లాడుతూ, వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, అతిసారం వంటి సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని ఆరోగ్య సంస్థలు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి వైద్యాధికారి తమ పరిధిలో వ్యాధుల పర్యవేక్షణను నిరంతరం నిర్వహిస్తూ, అనుమానిత కేసులను వెంటనే గుర్తించి చికిత్స అందించాలన్నారు. ప్రజల్లో సీజనల్ వ్యాధులపై విస్తృత అవగాహన కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, జ్వరం లేదా ఇతర లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు తెలియ జేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన సీజనల్ వ్యాధుల నివారణ కార్యక్రమాలను ఏ స్థాయిలోనూ నిర్లక్ష్యం చేయరాదని, విధుల నిర్వహణలో అలసత్వం లేదా నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారి డా. కళ్యాణ్ చక్రవర్తి, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. పూనమ్, జిల్లాలోని వైద్యాధికారులు మరియు సంబంధిత కార్యక్రమాల అధికారులు పాల్గొన్నారు...







## యన్‌సిసి విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ...



పాపన్నపేట, జులై 8 మెట్రో ఉదయం ప్రతినిధి
మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఎన్సిసి అధికారి శ్రవణ్ కుమార్ చేతుల మీదుగా ఎన్సిసి క్యాడేట్లకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్సిసి క్యాడేట్లకు యూనిఫామ్, షూ, టై, బెల్ట్, అప్రాణ్ తదితర వస్తువులు అందజేశారు. యన్ సి సి రెండవ సంవత్సరం కు చెందిన 47 మంది విద్యార్థులకు వీటిని అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ మహేశ్వర్, వెంకటేశం, అంజాగౌడ్, రవికాంత్, నరసింహులు, రమేష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ నమోదు ప్రక్రియను వేగవంతంగా చేయాలి

- **పోమాల్ పల్లి గ్రామాన్ని సందర్శించిన రెవిన్యూ ఇన్స్పెక్టర్.**
- **మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి..**



కేశంపేట(మెట్రో ఉదయం,జులై 08):
ప్రత్యేక ఇంటెన్సివ్ (SIR) రివిజన్ కార్యక్రమం నమోదు ప్రక్రియను వేగవంతంగా చేయాలని సూచించారు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి... ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ నమోదు ప్రక్రియలో భాగంగా బుధవారం పోమాల్ పల్లి గ్రామాన్ని సందర్శించారు. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో నమోదు ప్రక్రియను పంచాయతీ కార్యదర్శి అశోక్, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఐ. మాట్లాడుతూ మండలంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, మిగిలిన పనిని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులు (BLOలు) ప్రజల నుంచి నింపిన ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో సేకరించి,వెంటనే సంబంధిత యాప్‌లో డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు. అర్హత కలిగిన ఓటరు ముసాయిదా ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా, అనర్హులను ఓటరు జాబితా నుంచి తొలగించేలా చూడాలని కోరారు. ఇందులో గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్,అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి శ్రీనివాస్ చారి,ఉన్నారు..

## అశ్వాపురం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం తేదీ ది 08/07/2026. వర్షాకాలం పంటలకు ముందుగానే పెట్టుబడి సాయంగా ఎకరాకు 6 వేల రూపాయలు రైతుబరోసా డబ్బులు రైతుల ఖాతాలో వేసిన ముఖ్యమంత్రికి రైతుల తరపున ధ్యవాదాలు తెలుపుతూ కృతజ్ఞతగా ఈ రోజు పాలాభిషేకం చేశారు. మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ఓరుగంటి బిక్షమయ్య సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, వేములపల్లి రమేష్ , సర్పంచ్ లు మచ్చా నరసింహారావు, యేనిక ఉషారాణి, ఇర్పా కవిత, కుంజా జాను, ఉపసర్పంచ్ లు హర్షా నాయక్, మేకల అంజిబాబు, మాజీ సర్పంచ్ లు బట్టా సత్యనారాయణ, కాకా రాములు, సోడే వెంకటేశ్వర్లు, ఆవుల రవి, మాజీ VICE-MPP బేతం రామకృష్ణ, ఏనిక రవి, బరాజు సంపత్ కుమార్, బచ్చు వెంకటరమణ, మట్టా వీరభద్రారెడ్డి, SK. గాలిబ్, చెంచల రాము, తెల్లం వీరభద్రం, సింగం శ్రీధర్ , పర్సిక రాధాకృష్ణ, తెల్లం నాగరాజు, చామకూరు వెంకన్న, మానాది వెంకన్న ,గొల్లపల్లి నరేష్, తెల్లం వెంకటేశ్వర్లు గుర్రం తిరుపతి రావు, కుట్టి శ్రీను, రావులపల్లి నరసింహారావు, కోలా శశికాంత్, వల్లేపోగు బాబు, SK. మోసెన్, కొండా కృష్ణ, కొండా పద్మ, కొండా మాధవీలత, మురికిపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ సేవా సంఘం ఆధ్వర్యంలో మహాదేవపురంలో ఘనంగా డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు




కుత్బుల్లాపూర్, జూలై 8, ఉదయం :
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మహాదేవపురంలో వైఎస్సార్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వైఎస్సార్ నాయకులు సాతాల గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయన ప్రజాసేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి పేదల సంక్షేమానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ రాష్ట్ర మేధావుల ఫోరం అధ్యక్షులు వై. ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి, ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు జూపూడి ప్రభాకర్, ఆరే శ్యామల, కారుమూరు వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సేవా సంఘం సభ్యులు గంగిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, మల్లు సురేందర్ రెడ్డి, వెంకటస్వామి రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మురళి నాయక్, రాంభూపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సీతారాం, అంజి తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్ అభిమానులు, జగనన్న సైనికులు పెద్ద సంఖ్యలో హాజరై డాక్టర్ వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## రాజేందర్ నగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా (మెట్రో ఉదయం,జులై 08):
రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి. ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట రాజేందర్ నగర్ ఆర్డిఓ, తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జీ రాములు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



మెట్రో ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక



# డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో వేడుకలు

- జ్ఞాపకార్థం వాటర్ ట్యాంక్ అందజేత





సికింద్రాబాద్, జులై 08 (మెట్రో ఉదయం) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మెట్టుగూడ డివిజన్ కొత్తబస్తిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు కేక్ పంపిణీ చేశారు. రైతు సంక్షేమం, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి ప్రజా సంక్షేమ పథకాల ద్వారా డా.వైఎస్సార్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ర్యాల ఆదవయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాలకు 1000 లీటర్ల సామర్థ్యం గల కొత్త వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. అలాగే పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ర్యాల మహేందర్ తోపాటు ర్యాల రాజేందర్ యాదవ్ హామీ ఇచ్చారు. వారి సేవాభావాన్ని అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థి ప్రతినిధులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవాని త్రివేది (ఐ.ఎన్.టి.యు.సి) ఆల్ ఇండియా ఉమెన్స్ చైర్పర్సన్), రూత్ క్లారి (ఐ.ఎన్.టి.యు.సి) తెలంగాణ రాష్ట్ర మహిళా వర్కింగ్ (ప్రెసిడెంట్), ప్రతీవ్ రాజ్, ఎర్రబుచ్చి, నరేందర్, శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో బెల్ట్ షాపులు మూసివేయాలి

- గ్రామ సభల ద్వారా తీర్మానం చేసి బెల్ట్ షాపులు పూర్తిగా మూసివేయాలి
- అమ్మినవారికి 20 వేల రూపాయలు జరిమానా విధించాలి
- మండల సిపిఎం పార్టీ డిమాండ్



కొడిమ్యాల, జులై 8 (మెట్రో ఉదయం); రిపోర్టర్ కొండూరి సురేష్

చొప్పదండి నియోజకవర్గం బోయినపల్లి మండలం రత్నంపేట గ్రామంలో సిపిఎం పార్టీ పక్షాన గ్రామాల్లో బెల్ట్ షాపులు మూసివేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గానికి, కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గ్రామాల్లో చూసుకుంటే ఇష్టానుసారంగా బెల్టు షాపులు నడపడం వల్ల గ్రామాల్లో ఉన్న యువత మద్యానికి బానిసై, పక్కదారి పడుతున్నారని, అలాగే గ్రామాల్లో అశాంతి, గొడవలకు ప్రేరేపించే విధంగా మద్యం భూతం కారణమవుతుందని, గ్రామంలో పూర్తిగా అశాంతి వాతావరణం నెలకొనే పరిస్థితులు ఏర్పడ్డాయని, కాబట్టి ముఖ్యంగా గ్రామపంచాయతీ పాలకవర్గాలే గ్రామసభల ద్వారా తీర్మానాలు చేసి అమ్మిన వారికి జరిమానా విధించే విధంగా గట్టి చర్యలు తీసుకోవాలని, అలాగే ఆబ్కారీ డిపార్ట్మెంట్, పోలీస్ శాఖ మూసి వేసే విధంగా గట్టి చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ పక్షాన గ్రామ ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్,రత్నంపేట గ్రామస్తులు గోల్కొండ దేవయ్య, అత్తెన ఎర్రయ్య, ఎలాగూర్తి మల్లయ్య, ఇటిక్యాల వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

## అర్హుల ఓట్లు తొలగిపోకుండా బీఎల్‌ఓలు అప్రమత్తంగా పనిచేయాలి:

- ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



సికింద్రాబాద్, జూలై 08 (మెట్రోఉదయం)

సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను బీఎల్‌ఓలు నిర్మాణాత్మకంగా నిర్వహించి, రోజువారీగా వచ్చిన దరఖాస్తులను సంబంధిత బూత్ అధికారులకు వెంటనే సమర్పించాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సూచించారు. బుధవారం సీతాఫలమండిలోని ఓటర్ల సహాయతా కేంద్రాన్ని ఆయన పరిశీలించి, ఓటర్లు మరియు బీఎల్‌ఏలతో మాట్లాడారు. ఎస్‌ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నేత కిశోర్ కుమార్, సమన్వయకర్త రాజా సుందర్ తదితరులు పాల్గొన్నారు.



తలకొండపల్లి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మండల అధ్యక్షు లు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది

### విద్యను వ్యాపారంగా మారుస్తున్న

# పాఠశాలలపై చర్యలు తీసుకోరా?

- ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో అధిక ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి..!
- జాతీయ బీసీ జనసేన జాతీయ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప డిమాండ్.

రంగారెడ్డి జిల్లా (మెట్రో ఉదయం,జులై 08):

విద్యను వ్యాపారంగా మారుస్తున్న పాఠశాలల యాజమాన్యాలపై అధికారులు చర్యలు తీసుకోరంటూ అంటూ డిమాండ్ చేస్తున్నారు జాతీయ బీసీ జనసేన జాతీయ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప. ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు పెంపు పై మీడియా ద్వారా ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా బీసీ జాతీయ జనసేన డిమాండ్ జాతీయ బీసీ జనసేన జాతీయ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప మాట్లాడుతూ,,, రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చుతున్నాయనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.ప్రతి విద్యా సంవత్సరంలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ మధ్యతరగతి, పేద కుటుంబాలపై భారీ ఆర్థిక భారం మోపుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ట్యూషన్ ఫీజులతో పాటు అడ్మిషన్ ఫీజు, డెవలప్‌మెంట్ ఫీజు, ల్యాబ్ ఫీజు, యాక్టివిటీ ఫీజు, ట్రాన్స్‌పోర్ట్ ఫీజు వంటి వివిధ పేర్లతో అదనపు రుసుములు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, షూస్, బెల్ట్, టై వంటి వస్తువులను విద్యాసంస్థల నుంచే కొనుగోలు చేయాలని ఒత్తిడి తీసుకొచ్చి, అధిక ధరలకు విక్రయిస్తున్నారని పలువురు తల్లిదండ్రులు చెబుతున్నారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లోనే ఈ తరహా వ్యాపార కార్యకలాపాలు జరుగుతున్నప్పటికీ, వాటిపై సమర్థవంతమైన పర్యవేక్షణ అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేయడం, విద్యార్థులు తప్పనిసరిగా నిర్దిష్ట దుకాణాలు లేదా పాఠశాలల నుంచే వస్తువులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయడం వంటి అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, విద్యాశాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే ఫీజుల నియంత్రణకు పారదర్శక వ్యవస్థను అమలు చేసి, ప్రతి విద్యార్థికి అందుబాటులో విద్యను అందించేలా చర్యలు చేపట్టాలి. ”విద్య అనేది ప్రతి బిడ్డ హక్కు. దానిని వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపే విధానాలకు ముగింపు పలకాల్సిన సమయం వచ్చిందని పిలుపు నిస్తున్నారు.





## విద్యార్థులు తమ బాధ్యతలను అంకితభావంతో నిర్వహించాలి

- చదువుతో పాటు నాయకత్వ లక్షణాలు కూడా ముఖ్యమే.
- స్కూల్ కెప్టెన్ పి. వైష్ణవి, వైస్ కెప్టెన్‌గా జి.విజయలక్ష్మి ఎన్నిక.
- అట్టహాసంగా విద్యార్థుల పాఠశాల బాధ్యతల స్వీకారోత్సవం కార్యక్రమం.
- అభినందించిన ప్రిన్సిపాల్ మాలతి, సహోపాధ్యాయులు.





రంగారెడ్డి జిల్లా (మెట్రో ఉదయం,జులై 08:):

విద్యార్థులకు చదువుతో పాటు చిన్నప్పటి నుంచి నాయకత్వ లక్షణాలు కూడా ముఖ్యమేనని ప్రిన్సిపాల్ మాలతి అన్నారు.చేవెళ్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో విద్యార్థి నాయకుల బాధ్యతల స్వీకారోత్సవం (ఇన్వెస్టిచర్ సెరిమనీ) ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు.ఈ ఎన్నికల్లో భాగంగా విజయం సాధించిన స్కూల్ కెప్టెన్ పి. వైష్ణవి,వైస్ కెప్టెన్ జి.విజయలక్ష్మి, స్పోర్ట్స్ కెప్టెన్ కే. అనూష,లిటరరీ కెప్టెన్ బి. సంజన,కల్చరల్ కెప్టెన్ జే.స్వీటీ, మరియు వివిధ హౌస్లకు మెర్క్యూరీ, వీనస్, మార్స్, జుపిటర్ హౌస్ కెప్టెన్లను ఇతర విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు, సాష్‌లు అందజేసి అధికారికంగా బాధ్యతలు అప్పగించడం జరిగింది.





అనంతరం ప్రిన్సిపాల్ మాలతి విద్యార్థి నాయకులతో నాయకత్వ ప్రతిజ్ఞ చేయించి, నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో తమ బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. విద్యార్థులు తమ విధులను అంకితభావంతో నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఎంతో వైభవంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం మరియు సేవా స్ఫూర్తిని పెంపొందించే ఈ కార్యక్రమం అందరిని ఆకట్టుకుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు...

## వైఎస్సార్ ఆశయాల సాధనే నిజమైన నివాళి

- మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి
- ఆమనగల్లులో ఘనంగా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

మెట్రో ఉదయం అమంగల్ ప్రతినిధి రమేష్ జులై 7 రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ పట్టణంలో మాజీ ముఖ్య మంత్రి దివంగత నేత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఆమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ చేసి స్థానిక ప్రభుత్వాసు పత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివా స్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్ అని కొనియాడారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, నిరుపేదల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర సింహ మాజీ జెడ్పిటిసి శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి డిసిసి కార్యదర్శి మానయ్యా కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి కో ఆప్షన్ సభ్యుడు ఖాదర్ డైరెక్టర్ శ్రీశైలం మాజీ మండల అధ్యక్షుడు జగన్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు మాజీ ఎంపీపీ అనిత విజయ్ కొండల్ రెడ్డి ఖాదర్ సర్పంచ్ ప్రశాంతి రవి ఉప సర్పంచ్ సురేష్ నాయక్ బలరాం ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ఎంగల్ ప్రసాద్ కృష్ణ నాయక్ పూసల సత్యం శివాజీ మైసయ్య రాజ్య నాయక్ ఒగ్గు మహేష్ ఆనంద నాయక్ బలరాం మంగళపల్లి జగన్ రాజు యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్ ఎంఎస్సీ ఫరీద్ మల్లేష్ నాయక్ శ్రీధర్ నాయక్ మహేష్ నాజర్ ఫిరోజ్ శీను నాయక్ బొబ్బిలి గౌస్ సురేష్ అంజత్ పూసల పరమేష్ తోట శీను కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్‌కు పాలాభిషేకం

బూర్గంపాడు మండలం జులై 8 ఉదయం న్యూస్:-( పినపాక నియోజకవర్గం ప్రతినిధి రావులపల్లి నరసింహారావు )

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఖరీఫ్ పంట పెట్టుబడి సహాయం కొరకు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో సకాలంలో వేసినందుకు ఈరోజు బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి బూర్గంపహాడ్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పూలపెల్లి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల కోసం గతంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందని, సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తుందని, రైతులకు ఉచిత కరెంటు ఇస్తుందని రైతును రాజు చేయడమే ఈ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ధన్యవాదములు తెలియజేశారు.



## చనిపోయిన కాంగ్రెస్ కార్యకర్త ఎద్దుల శంకర్ కుటుంబానికి అండగా తలకొండపల్లి మాజీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి



మెట్రో ఉదయం ఆమనగల్ ప్రతినిధి రమేష్ జులై 7:
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి గ్రామ వాస్తవ్యులు తలకొండపల్లి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు ఎద్దుల శంకర్ (శ్రీకాంత్) మిడ్జిల్ లో జరిగిన ముఖ్యమంత్రి బహిరంగ సభలో సొమ్మసిల్లి పడిపోవడంతో చికిత్స నిమిత్తం మహబూబ్నగర్ ఎస్వీఎస్ హాస్పిటల్ తీసుకెళ్లడం జరిగింది అక్కడ కూడా చికిత్సకు స్పందించక పోవడంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ తీసుకె ళ్లినారు అక్కడ నిన్న ఉదయం 5:00 గంటలకు శంకర్ చనిపోవడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సేవాగుణం గల అన్న దోకూరి ప్రభాకర్ రెడ్డి బుధవారం శంకర్ కుటుంబానికి చేరుకుని చిత్రపటానికి పూలమా లవేసి నివాళులర్పించి వారి తల్లి అదుల అంజమ్మకి పరామర్శించి 10000-00 పదివేల రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందిం చారు,ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రకంటి శివకుమార్ గౌడ్,నరేందర్ , శ్రీధర్ రెడ్డి , ఎన్నం వేంకటేశ్వర రెడ్డి,మట్ట అంజయ్య, ,చంద్రధన మాజీ ఎంపిటిసి రాములు, మచ్చేందర్, ఏధుల మహేష్, భాస్కర్, గౌస్, నాగేష్, తది తరులు పాల్గొన్నారు...

## దుండిగల్ డివిజన్‌లో ప్రజా సమస్యలపై పర్యటించిన మాజీ సర్పంచ్ కావలి గణేష్



కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 08, ఉదయం :
దుండిగల్ డివిజన్ పరిధిలోని దుండిగల్ గ్రామంలోని ఎలూరు బస్తీ, దాసరి బస్తీ, మార్కెట్ ఏరియా, మద్దూర్ బస్తీ ప్రాంతాల్లో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు బుధవారం దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ విస్తృతంగా పర్యటించారు. ఆయన గతంలో కూడా దుండిగల్ ప్రాంతంలోని పౌర సమస్యలపై స్పందిస్తూ ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి పలు అంశాలను తీసుకెళ్లిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, దెబ్బతిన్న రహదారులు, వీధి దీపాల నిర్వహణ, పారిశుధ్యం, దోమల నివారణ వంటి సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు వెల్లడించిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని కావలి గణేష్ హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో వాపుల శ్రీనివాస్, దొంతి మహేష్ ముదిరాజ్, దత్తు రాజ్ యాదవ్ తదితరులు పాల్గొని స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.

## మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 08, ఉదయం :
బుధవారం మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ప్రగతి నగర్‌లోని వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చౌరస్తా వద్ద ప్రగతి నగర్ (276) డివిజన్ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతిరెడ్డి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన జయంతి వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయన ప్రజాసేవలను, సంక్షేమ పాలనను స్మరించుకున్నారు. అలాగే నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని కొనియాడారు. రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు సహా సమాజంలోని ప్రతి వర్గం సంక్షేమమే లక్ష్యంగా అనేక ప్రజాహిత పథకాలను అమలు చేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని అన్నారు. వైఎస్సార్ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన వైఎస్సార్ సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడం ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఆమనగల్లు నూతన కాంగ్రెస్ మండల, మున్సిపల్ అధ్యక్షులకు ఘన సన్మానం చేసిన ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్






మెట్రో ఉదయం ఆమనగల్ ప్రతినిధి రమేష్ జులై 7
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మండల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను రంగా సన్మానించినారు ఈ సందర్భంగా ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బలోపేతం అవుతుందని అదేవిధంగా ఆమనగల్ మున్సిపాలిటీ మండల్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనిచెప్పడం జరిగింది అదేవిధంగా రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పార్టీని అందరం కలిసి పటిష్టటం చేయవలసిన అవసరం ఉందని చెప్పడం జరిగింది అదే విధంగా నూతనంగా నియమితులైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగంను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి నూతన అధ్యక్షులు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహా మాజీ జెడ్పిటిసి శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి డిసిసి కార్యదర్శి మానయ్యా కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి కో ఆప్షన్ సభ్యుడు ఖాదర్ డైరెక్టర్ శ్రీశైలం మాజీ మండల అధ్యక్షుడు జగన్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు మాజీ ఎంపీపీ అనిత విజయ్ కొండల్ రెడ్డి ఖాదర్ సర్పంచ్ ప్రశాంతి రవి ఉప సర్పంచ్ సురేష్ నాయక్ బలరాం ఎంగల్ ప్రసాద్ కృష్ణ నాయక్ పూసల సత్యం శివాజీ మైసయ్య రాజ్య నాయక్ ఒగ్గు మహేష్ ఆనంద నాయక్ బలరాం మంగళపల్లి జగన్ రాజు యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్ చీంబఉ ఫరీద్ మల్లేష్ నాయక్ శ్రీధర్ నాయక్ మహేష్ నాజర్ ఫిరోజ్ శీను నాయక్ బొబ్బిలి గౌస్ సురేష్ అంజత్ పూసల పరమేష్ తోట శీను పూసల వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

### రేవంత్ రెడ్డి ప్రభుత్వం

## రైతు సంక్షేమానికి కట్టుబడి ఉంటుంది

- మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి
- సోనియా గాంధీ సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

మెట్రో ఉదయం ఆమనగల్ ప్రతినిధి రమేష్ జులై 7:
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమన గల్లు రాజీవ్ గాంధీ చౌరస్తా లో ఆమనగల్లులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. సన్న వరిధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వడం, ఖరీఫ్ సీజన్‌కు రైతు భరోసా నిధులను విడుదల చేయడం రైతులకు ఎంతో ఊరటనిచ్చే నిర్ణయమని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రైతాంగానికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని రైతులు స్వాగతిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ మాజీ జెడ్పిటిసి శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి డిసిసి కార్యదర్శి మానయ్యా కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి కో ఆప్షన్ సభ్యుడు ఖాదర్ డైరెక్టర్ శ్రీశైలం మాజీ మండల అధ్యక్షుడు జగన్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు మాజీ ఎంపీపీ అనిత విజయ్ కొండల్ రెడ్డి ఖాదర్ సర్పంచ్ ప్రశాంతి రవి ఉప సర్పంచ్ సురేష్ నాయక్ ఎంగల్ ప్రసాద్ కృష్ణ




నాయక్ పూసల సత్యం శివాజీ మైసయ్య రాజ్య నాయక్ ఒగ్గు మహేష్ ఆనంద నాయక్ బలరాం మంగళపల్లి జగన్ రాజు యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్ చీంబఉ ఫరీద్ మల్లేష్ నాయక్ శ్రీధర్ నాయక్ మహేష్ నాజర్ ఫిరోజ్ శీను నాయక్ బొబ్బిలి గౌస్ సురేష్ అంజత్ పూసల పరమేష్ తోట శీను కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

### వైఎస్ఆర్ జయంతి సందర్భంగా

## ఘన నివాళులు అర్పించిన గూడ ఐలయ్య గౌడ్




కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 08, ఉదయం :
రోడామేస్త్రి నగర్ డివిజన్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకురాలు గూడ వరమ్మ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ, సంయుక్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వై.ఎస్. రాజశేఖర రెడ్డి బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి విశేష కృషి చేశారని అన్నారు. ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత వైద్యం వంటి పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపి, వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. అదేవిధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా గాంధీ, వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళా శక్తి, నిరుద్యోగ యువతకు ఉద్యోగాల భర్తీ, ఉచిత విద్య, వైద్యం, ఆధునిక పాఠశాలల ఏర్పాటు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిగా చేయడమే వైఎస్సార్‌కు నిజమైన నివాళి అవుతుందని, ఆ లక్ష్య సాధన కోసం కాంగ్రెస్ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే వైఎస్సార్ అకాల మరణం దేశ ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ, అడ్వకేట్ సాయి పూజ, సాయి ప్రవీణ్ గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు మంగ, సుశీల, జయమ్మ తదితరులు పాల్గొని వైఎస్సార్‌కు ఘనంగా నివాళు లర్పించారు.

## మౌలిక వసతుల కల్పనే అభివృద్ధికి పునాది

- బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 08, ఉదయం :
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 293వ డివిజన్ సూరారం పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో బుధవారం బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మౌలిక వసతుల కల్పన ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా కాలనీల్లో మౌలిక సదుపాయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేసి శ్రీరామ్ నగర్ కాలనీని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈఈ అనురాగ్, వాటర్ వర్క్స్ డీజీఎం రవి నాయక్, మేనేజర్ రోహిణి, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్,



సీనియర్ నాయకులు కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి, కోల రవీందర్ ముదిరాజ్, సిద్ధిక్, కోల శ్రీకాంత్, హెచ్ఏఎల్ బషీరుద్దీన్, యోగ మల్లేష్, స్థానిక నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బేటీ బచావో - బేటీ పడావో

- **మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాల ఝురాసంగం.**
- **జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు.**

సంగారెడ్డి జిల్లా (ఉదయం ప్రతినిధి జూలై 8) మహిళా సాధికారత కేంద్రం సహకారంతో బేటీ బచావో - బేటీ పడావో (BBBP) కార్యక్రమంలో భాగంగా, ఝురాసంగం మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థినుల కోసం అవగాహన కార్య క్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి కె. లలిత కుమారి గారు మాట్లాడుతూ, బాల్య వివాహాల నిషేధ చట్టం -2006, పోష్ (POSH) చట్టం, పోక్సో (POCSO)





చట్టం, మహిళలు మరియు చిన్నారుల రక్షణకు సంబంధించిన హెల్ప్‌లైన్ నంబర్లు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆడపిల్లల ప్రాముఖ్యత, విద్య యొక్క అవసరం, మహిళల భద్రత మరియు సాధికారతకు సంబంధించిన పలు అంశాలపై విద్యార్థినులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ, డీసీపీవో, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త, మెడికల్ ఆఫీసర్, సఖి సెంటర్ ప్రతినిధులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, పోలీసు శాఖ సిబ్బంది, జెండర్ స్పెషలిస్ట్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, పాఠశాల సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యోగ ధ్యానం ద్వారానే అనేక సమస్యలు వ్యాధులు దూరం

- **ముగింపు సమావేశంలో చిట్యాల సర్పంచ్ తౌటమ్ లక్ష్మీ అంతయ్య**

చిట్యాల మెట్రో ఉదయం న్యూస్

యోగా ధ్యానం సాధన ద్వారా సమస్యలు తగ్గి వ్యాధులు దూరమైతాయని మనిషి ఆయుష్షు పెరుగుతుందని చిట్యాల సర్పంచ్ తవటం లక్ష్మీ అంతయ్య అన్నారు గత మూడు రోజులుగా చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శ్రీరామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ట్రైనర్స్ చెరుకుపల్లి రవీందర్ మాధవి గార్లు నిర్వహించిన యోగా ద్యానోత్సవ శిక్షణ శిబిరం ముగింపు సమావేశం బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ సర్పంచ్ లక్ష్మీలు మాట్లాడుతూ మనిషి దైనందిన జీవితంలో ఎంతో ఉపకరించు యోగ ధ్యానం శిక్షణ శిబిరము చిట్యాలలో ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని ప్రస్తుతమున్న మానసిక ఒత్తిడి లను తట్టుకోవాలంటే ప్రతివారు తప్పనిసరిగా యోగ ధ్యానాన్ని చేయాలని వారు సూచించారు అభ్యాసకులు ప్రతిరోజు తప్పనిసరిగా ఉదయము సాయంత్రము యోగా ధ్యానం చేయడము అలవాటు చేసుకుంటే అనేక



సమస్యలు దూరం కావడంతో పాటు వ్యాధులు సైతం వారి దరి చేరవని అన్నారు మరింత మందికి ధ్యానం యోగ చేరే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను వారు కోరారు ఈ సందర్భంగా పలువురు అభ్యాసకులు మాట్లాడుతూ శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ఫుల్నెస్ సంస్థ గత సంవత్సర కాలంగా చేపట్టిన యోగా ద్యానోత్సవం మూలంగా అనేక ప్రయోజనాలను పొందడం జరిగిందని వారు తెలిపారు ప్రశాంతమైన జీవితాన్ని గడపాలంటే ప్రతి ఒక్కరూ యోగ ధ్యానంపై దృష్టి సారించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుండి అభ్యాసకులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ వరకు బస్సు సౌకర్యం కల్పించండి

- **వేములవాడ డిపో మేనేజర్‌కు వినతి పత్రం**
- **జగిత్యాల జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్.**

కొడిమ్యాల, జులై 8 (మెట్రో ఉదయం); రిపోర్టర్ కొండూరి సురేష్

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ కు వివిధ గ్రామాల నుండి విద్యార్థిని విద్యార్థులు వస్తుంటారు. ఇందుకుగాను ఆర్టీసీ వారు బస్సు సౌకర్యం కల్పించారు. కానీ ఈ మధ్యన సరైన వేళకు బస్సు రాకపోవడం,అంతేకాకుండా వచ్చిన బస్సు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద పిల్లలను దించి వెళ్తుంది.దూరం నడవవలసి వస్తుంది.కొందరు మధ్యలోనే వెళ్ళిపోతున్నారు. బాలికలు కూడా దూరం నడవవలసిరావడం వలన రహదారి వెంట ఇబ్బందులు పడుతున్నారు. కావున ఆర్టీసీ వారు ఇచ్చిన బస్సు సౌకర్యమును మోడల్ స్కూల్ వరకు నడిపి బడి పిల్లల అసౌకర్యమును తొలగించాలని కోరుతూ వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ కు జగిత్యాల జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్ వినతి పత్రం సమర్పించారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడిగా మార్తి శ్రీనివాసరావు ఏకగ్రీవ ఎన్నిక...

- **భద్రాచలం అక్షయ్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా సమావేశం...**
- **నూతన జిల్లా కమిటీ ఘనంగా ప్రమాణ స్వీకారం.. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ...**



కరకగూడెం, జులై 8 ( ఉదయం ) రిపోర్టర్ సారిక: భద్రాచలం వేదికగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా సమావేశం - జిల్లా ఉపాధ్యక్షుడిగా మార్తి శ్రీనివాసరావు ఏకగ్రీవ ఎన్నిక భద్రాచలం పట్టణంలోని అక్షయ్ ఫంక్షన్ హాల్‌లో ఈరోజు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీ శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లాకు చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ఆంధ్రప్రభ పినపాక నియోజకవర్గ ఇన్‌చార్జి మార్తి శ్రీనివాసరావు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు సంఘం నాయకులు, సభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వృత్తి అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు...

## టీయూడబ్ల్యూజే జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మొహమ్మద్ ఫారుఖ్

- **జర్నలిస్టుల హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తానని ప్రతిజ్ఞ**



కరకగూడెం: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కరకగూడెం మండలానికి చెందిన సాక్షి దినపత్రిక రిపోర్టర్ మొహమ్మద్ ఫారుఖ్ ఎన్నికయ్యారు.ఈ మేరకు బుధవారం భద్రాచలంలో నిర్వహించిన జిల్లా సెమినార్‌లో రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో ఆయన నూతన బాధ్యతలను స్వీకరిస్తూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మొహమ్మద్ ఫారుఖ్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తానని, యూనియన్ బలోపేతానికి తన వంతు కృషి అందిస్తానని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.కాగా మొహమ్మద్ ఫారుఖ్‌కు స్థానిక జర్నలిజంలో సుదీర్ఘ అనుభవం ఉంది.గతంలో పినపాక నియోజకవర్గ ఐజేయూ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సేవలందించారు.అలాగే కరకగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ, స్థానిక విలేకరుల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించారు. జిల్లా కమిటీలో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా అవకాశం దక్కడంపై కరకగూడెం ప్రెస్ క్లబ్ సభ్యులు,తోటి జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## డీపీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా చుంచు నరేష్



హనుమకొండ, జూలై 8(మెట్రో ఉదయం ): దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మూలవాసి, అంబేద్కర్ వాది చుంచు నరేష్ నియమితులయ్యారు. డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ ఆదేశం మేరకు రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ బుధవారం నియామక ఉత ర్వులు జారీ చేశారు. జిల్లాలో దళిత సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని చుంచు నరేష్ పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన డిబీ ఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్) కార్యక్రమంపై ఓటర్లకు అవగాహన కల్పించిన వీరారెడ్డి నరేందర్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 08, ఉదయం :

బుధవారం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని దుర్గా ఎస్టేట్ 578వ బూత్‌లో ఉన్న వెంకటేశ్వర కాలనీ కమ్యూనిటీ హాల్‌లో, బూత్ లెవల్ అధికారులతో (బిఎల్ఓ లు) కలిసి స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ (సర్) కార్యక్రమంపై ఓటర్లకు అవగాహన కల్పించారు బీఆర్ఎస్ పార్టీ 578వ బూత్ ఇన్‌చార్జ్, సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఓటర్ల ఏనుమేరేషన్ ఫార్మ్స్ ను పరిశీలించడం, ఈపిఐసి /ఓటర్ వివరాలను ధృవీకరించడం, సంబంధిత బూత్‌లను గుర్తించడం, నింపిన ఫారమ్‌లను స్వీకరించడం, అలాగే ఏనుమేరేషన్ ఫారం ను సరైన విధంగా ఎలా నింపాలో ప్రజలకు బిఎల్ఓ లతో కలిసి వివరించారు. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ (సర్) కార్యక్రమం ఉద్దేశం అర్హులైన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో ఉండేలా చూడడం, అనర్హ లేదా తప్పు నమోదులను సరిచేయడం. ఇందుకోసం బిఎల్ఓ లు ఇంటింటికీ వెళ్లి ఏనుమేరేషన్ ఫార్మ్స్ పంపిణీ చేసి, వాటిని సేకరించి ధృవీకరణ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ కార్యదర్శి మహేష్, అశోక్ కుమార్, కాలనీ సభ్యులు, వివిధ కాలనీలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైఎస్సార్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 08, ఉదయం :

వైఎస్సార్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ముఖ్యమంత్రి వై . ఎస్ . రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం జూలై 8ను వైఎస్సార్ జయంతిగా విస్తృతంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నిరుపేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 108 ఉచిత అంబులెన్స్ సేవలు, రైతు సంక్షేమ కార్యక్రమాలు వంటి అనేక ప్రజాహిత పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేతగా వైఎస్సార్ గుర్తింపు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు.

## మంచి అలవాట్లు, సత్ప్రవర్తన ప్రాథమిక విద్య నుంచే విద్యార్థులు అలవర్చుకోవాలి: బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 08, ఉదయం :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129వ డివిజన్ సూరారం పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న "ఆన్ టైం స్కూల్"లో మొక్కల పెంపకం, పచ్చదనం పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించగా, బుధవారం బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు ప్రాథమిక విద్య దశ నుంచే మంచి అలవాట్లు, సత్ప్రవర్తనతో పాటు పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. మొక్కల పెంపకం ద్వారా వాతావరణ సమతుల్యత కాపాడబడుతుందని, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, మొక్కల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉదయ్ కిరణ్, ప్రిన్సిపల్ పద్మ కుమారి, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కోలా శ్రీకాంత్, సిద్ధిక్, హెచ్ఏఎల్ బషీరుద్దీన్, యోగ మల్లేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో రూ.45 లక్షలతో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం



కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 08, ఉదయం :
సాయి నగర్ బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో బాల బ్రహ్మచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.45 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి కృషి ఫలితంగా మంజూరయ్యాయని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కోలన్ హన్మంత్ రెడ్డి డబుల్ బెడ్‌రూమ్ కాలనీ కమిటీ స్థలంలో కొబ్బరికాయ కొట్టి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో కాలనీ ప్రజలకు సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు, సాంస్కృతిక వేడుకలు మరియు ఇతర ప్రజా అవసరాలకు ఒక శాశ్వత వేదిక అందుబాటులోకి రానుంది. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్‌రూమ్ కాలనీ కమిటీ సభ్యులు, కాలనీ నివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



చిట్యాల, నల్లగొండ:జులై 08(మెట్రో ఉదయం):
రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రూ.9 వేల కోట్ల నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ చిట్యాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ వేముల వీరేశం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతు భరోసా పథకం ద్వారా రాష్ట్రంలోని రైతులకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్, వైస్‌చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మీ సైదులు, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, కౌన్సిలర్ దేశపాక లత రాజేష్, కో-ఆప్షన్ సభ్యులు బెల్లి సత్తయ్య, ఇమ్రాన్, నాయకులు పాటి మాధవరెడ్డి, మేడిశెట్టి ఉమాశంకర్, బొబ్బల రాంరెడ్డి, కొమటిరెడ్డి రాంరెడ్డి, చిలువేరు శేఖర్, వరకాంతం నరేందర్‌రెడ్డి, గాలి లింగయ్య, రుద్రారపు లింగస్వామి, పోకల యేసు చొల్లేటి శ్రీకాంత్, అమరోజు మదన్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జయంతి వేడుకలు



చిట్యాల, నల్లగొండ: జులై 08(మెట్రో ఉదయం):
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా చిట్యాలలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ఎద్దులపురి కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేదల సంక్షేమం కోసం వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. అలాగే పెద్దకాపర్తి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, కౌన్సిలర్లు నాగిళ్ల సుధాకర్, కుక్కల మోహన్, జక్రిపోతుల సత్యనారాయణ, బొబ్బలి సందీప రామ్ రెడ్డి , కో ఆప్షన్ సభ్యులు బెల్లి సత్తయ్య ఎస్.కె ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడిశెట్టి ఉమాశంకర్ , వనం వెంకన్న, పాటి మాధవ రెడ్డి, ఇమ్మడి వెంకన్న, గుండబోయిన సైదులు , దేశపాక రాజేష్ ,సిలువేరు శేఖర్, మన్నెం సైదులు, దాసరి వెంకన్న, జిట్ట శేఖర్ , రుద్రారపు లింగస్వామి దామును రీ అశోక్, ఎస్.కె ఫరీద్ ఎస్.కె అక్రమ్ పాల్గొన్నారు

## జర్నలిస్టు నర్సింగరావును పరామర్శించిన మామిడి బాల్‌రెడ్డి



సికింద్రాబాద్, జులై 08 (మెట్రోఉదయం)
నమస్తే తెలంగాణ రిపోర్టర్ నర్సింగరావుకు ఇటీవల బైపాస్ శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో పద్మారావు నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి బాల్‌రెడ్డి బుధవారం బోయిగూడలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. నర్సింగరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకుని సాధారణ జీవనంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి విలేఖరి వి.జె. శేషగిరిరావు పాల్గొన్నారు.

## ఇంటింటికీ మొక్కల పంపిణీ



చిట్యాల, నల్లగొండ : జులై 08(మెట్రో ఉదయం):
వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామ సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ఆరెగూడెం గ్రామంలో ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జుంజు రాజు, వార్డు సభ్యురాలు సాపిడి అనిత అశోక్, గ్రామస్తులు లడే రాములు, బేబిరి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## తన పాటలతో ప్రజల్లో చైతన్యం నింపిన మహమ్మద్ నిస్సార్

- ఘనంగా నివాళులు అర్పించిన ప్రజానాట్యమండలి




మేడిపల్లి జులై 8(మెట్రో ఉదయం)
తెలంగాణ ప్రజానాట్యమండలి ముద్దుబిడ్డ మహమ్మద్ నిస్సార్ ఆరవ వర్ధంతి సందర్భంగా పీర్జాదిగూడలోని బస్ డిపో వద్ద తెలంగాణ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా తెలంగాణ ప్రజానాట్యమండలి కార్యదర్శి వెంకటాచారి మాట్లాడుతూ భౌతికంగా నిస్సార్ మనకు దూరమైన ఆయన రాసిన వేలాది పాటలు ప్రజలలో బతికే ఉన్నాయని తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో వీర తెలంగాణ రగిలే విప్లవాల కిల్లరా. పందు వెన్నెలలోన పేదలు వేసుకున్న గుడిసెల కోసం రండిరా మాయన్నో లెండిర కూలన్న.. ఇట్లాంటి పాటలు వేలాదిగా రాసి ప్రజల్లో ఉత్తేజాన్ని నింపిన నిస్సార్ కి జోహార్లు తెలిపారు. ప్రజానాట్యమడలి అధ్యక్షురాలు ప్రమీల మాట్లాడుతూ శిక్షణా తరగతులలో అనేక పాటలు మాటలు ఆటలు నేర్పించిన నిసారన్నకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్, సిపిఐ కార్యవర్గ సభ్యులు జంగిడి లక్ష్మి, బీసీ సంఘం అధ్యక్షులు బాపిరాజు, రమా, తార, నరసమ్మ, ఇస్తారి, సైదమ్మ, సోమరాజు, అండాలు, సరిత, భూతం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి రూ.25 వేల విరాళం..


- అభివృద్ధికి అండగా ఉంటామని ర్యాల సోదరుల హామీ



సికింద్రాబాద్, జులై 08 (మెట్రోఉదయం)
మెట్టుగూడ డివిజన్‌లోని దూదిబావి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి ర్యాల ఆదవయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.25,000 విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రతినిధులు సాయి తో పాటు ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందించారు. ఈ సందర్భంగా ర్యాల మహేందర్ యాదవ్, ర్యాల రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు దేవాలయ అభివృద్ధికి కూడా ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. వారి సేవా భావాన్ని దేవాలయ ప్రతినిధులు, కమిటీ సభ్యులు అభినందిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి అందించిన ఆర్థిక సహాయం అభినందనీయమని పేర్కొన్నారు.

## స్పందనకు వందనం..

- మెట్రో ఉదయం వార్తతో కదిలిన అధికార యంత్రాంగం



జగిత్యాల, జులై 8, (మెట్రో ఉదయం:)
మెట్రో ఉదయం దిన పత్రికలో మంగళవారం ప్రచురితమైన రహదారులు వెంట చెట్లు నాటడానికి హద్దులు నిర్ణయించాలి అనే శీర్షికన వెలువడిన వార్త కు స్పందించిన జిల్లా అధికారులు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయగా, జగిత్యాల రూరల్ మండల ఎంపిడివో వారి పరిధిలోని 29 గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సంబంధిత క్లస్టర్ ఏ ఈ లకు ఆయా గ్రామాల సర్పంచులను సమన్వయం చేసుకుని రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటుటకు హద్దులు నిర్ణయించుకోవాల్సిందిగా ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు మెట్రో ఉదయం పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.


ఉదయం
రహదారుల వెంట చెట్లు నాటడానికి హద్దులు నిర్ణయించాలి

## ఉప్పల్ ట్రాఫిక్ ఏసీపీ ప్రత్యేక డ్రైవ్

- ఏఎస్‌రావునగర్‌లో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు.. నో పార్కింగ్‌లో వాహనాలపై కేసులు




కాప్రా, జులై 8 (మెట్రో ఉదయం):
మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్-2 పరిధిలోని ఉప్పల్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ కె. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం రాధిక ఎక్స్ రోడ్డు నుంచి ఏఎస్‌రావునగర్ మీదుగా కెనరా జంక్షన్ వరకు ప్రత్యేక ట్రాఫిక్ అమలు డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుట్‌పాత్‌లను, ప్రధాన రహదారిని ఆక్రమించిన అక్రమ నిర్మాణాలు, వ్యాపారాలను తొలగించారు. అలాగే నో పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాలు నిలిపిన వారిపై, రహదారిపై అక్రమ పార్కింగ్‌కు పాల్పడిన వాహనదారులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేశారు. ఏసీపీ సంపత్ కుమార్ ఫుట్‌పాత్ వ్యాపారులు, వాణిజ్య సంస్థల యజమానులతో మాట్లాడి వెంటనే ఆక్రమణలను తొలగించాలని, ప్రధాన రహదారిపై అక్రమ పార్కింగ్‌ను పూర్తిగా నివారించాలని సూచించారు. వినియోగదారులు, సందర్శకులు కూడా రాకపోకలకు ఆటంకం కలిగించేలా వాహనాలను నిలపకుండా చూడాల్సిన బాధ్యత వ్యాపార సంస్థల యజమానులదేనని స్పష్టం చేశారు. వాణిజ్య సంస్థల యజమానులు తమ దుకాణాల ముందు లేదా ప్రధాన రహదారిపై, ముఖ్యంగా నో పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాలు నిలిపేందుకు అనుమతించవద్దని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. అలాగే ఫుట్‌పాత్ వ్యాపారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫుట్‌పాత్‌లు లేదా రహదారులను ఆక్రమించవద్దని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యల నివారణ, ప్రజల భద్రత కోసం ఇలాంటి ప్రత్యేక తనిఖీలు గురువారం నుంచి నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో డెల్టా-1, డెల్టా-2 సిబ్బందితో పాటు ఎస్ఐలు, కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిలకలగూడలో ఇంటి తాళం పగులగొట్టి చోరీ చేసిన నిందితుడు అరెస్ట్




సికింద్రాబాద్, జులై 08 (మెట్రోఉదయం)
చిలకలగూడ పోలీసులు ఇంటి తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్న ఓ నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి కొంత దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. బీదల్ బస్తీ సమీపంలోని టీఆర్‌టీ క్వార్టర్స్‌లో నివాసముంటున్న బబ్బూర్ శివ గౌడ్ ఫిర్యాదు మేరకు క్రైం నెం.327/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫిర్యాదుదారుడు జులై 5న కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పల్‌కు వెళ్లి, జులై 6న ఇంటికి తిరిగి వచ్చేసరికి ప్రధాన తలుపు తాళం పగులగొట్టి ఉండగా, రూ.15 వేల నగదు, బంగారు చెవిపోగులు, బంగారు గొలుసు అపహరించినట్లు గుర్తించారు. దర్యాప్తులో భాగంగా సేకరించిన ఆధారాలు, విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తమ్మిశెట్టి రాజు (25)ను అదుపులోకి తీసుకొని విచారించగా, చిలకలగూడతో పాటు వరసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా ఇదే తరహా చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. దొంగిలించిన బంగారు ఆభరణాల్లో ఎక్కువ భాగాన్ని విక్రయించి, వచ్చిన నగదును వ్యక్తిగత ఖర్చులు, అప్పులు తీర్చేందుకు వినియోగించినట్లు వెల్లడించాడు. నిందితుడి వద్ద నుంచి ప్రస్తుత కేసుకు సంబంధించిన రూ.1,000 నగదు స్వాధీనం చేసుకోగా, మరో రెండు బంగారు ఉంగరాలు వరసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుకు సంబంధించినవిగా పోలీసులు గుర్తించారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, రిమాండ్‌కు పంపారు. మిగిలిన దొంగిలించిన సొత్తు స్వాధీనం చేసుకోవడం, ఇతర కేసుల్లో నిందితుడి ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సందర్భంగా చిలకలగూడ ఎస్‌హెచ్‌వో వి. రామకృష్ణ ప్రజలు ఇళ్లను ఖాళీగా వదిలి వెళ్లే సమయంలో తలుపులు, తాళాలు భద్రంగా వేసి, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్-100/112కు సమాచారం అందించాలని సూచించారు.

## శుభాకాంక్షలు తెలిపి నూతన వస్త్రాలు అందజేసిన సర్పంచ్



రాయికల్ జులై 8 :
రాయికల్ మండలం అయోధ్య గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు చిట్యాల మానస సురేష్ ల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి నూతన వస్త్రాలు అందజేసిన సర్పంచ్ సిరిపురం లక్ష్మీ గంగాధర్ ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ చొప్పదండి తిరుపతి, కార్యదర్శి కళ్యాణ్, కారోబార్ తదితరులు పాల్గొన్నారు

# రియల్ ఎస్టేట్ బాధిత రైతుల పక్షాన శాసన మండలి నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి



హనుమకొండ జులై 8 ఉదయం ప్రతినిధి
– రేగొండ మండలానికి చెందిన 28 మంది రైతులు సికింద్రాబాద్ లోని ఇన్‌క్రెడిబుల్ ఇండియా రియల్ ఎస్టేట్ సంస్థ ద్వారా షాద్‌నగర్‌లో ప్లాట్లు కొనుగోలు చేశారు. డబ్బులు పూర్తిగా చెల్లించి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ, రకరకాల కుంటి సాకులతో, ప్లాట్ల రిజిస్ట్రేషన్లు చేయకుండా కాలయాపన చేస్తుండడంతో బాధిత రైతులు తమ సమస్యను శాసన మండలి ప్రతిపక్షనేత శ్రీ సిరికొండ మధుసూదనాచారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మధుసూదనాచారి బాధిత రైతులతో కలిసి వెస్ట్ మారేడుపల్లిలో ఉన్న ఇన్‌క్రెడిబుల్ ఇండియా రియల్ ఎస్టేట్ కార్యాలయానికి స్వయంగా వెళ్లి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌తో చర్చించారు. ఈ సందర్భంగా ఆగస్టు 31లోగా సమస్యను పరిష్కరించి, ప్లాట్ల రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తామని సంస్థ ఎండీ హామీ ఇచ్చారు. అయితే చెప్పిన సమయానికి పని జరగకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని మధుసూదనాచారి హెచ్చరించారు. రియల్ ఎస్టేట్ కంపెనీ మోసం చేసిందని మాకు అన్యాయం జరిగిందని మాకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ సభాపతి ప్రస్తుత ఎమ్మెల్సీ శాసనమండలి ప్రతిపక్ష నేత శ్రీ సిరికొండ మధుసూదనాచార కి విషయం తెలియజేయగా వెంటనే స్పందించి రియల్ ఎస్టేట్ కంపెనీ దగ్గరికి స్వయంగావెళ్లి మాకు న్యాయం జరగాలని మాట్లాడడంత బాధితులు సంతోషించారు

# యోగ ధ్యానం ద్వారానే అనేక సమస్యలు వ్యాధులు దూరం

- ముగింపు సమావేశంలో చిట్యాల సర్పంచ్ తౌటమ్ లక్ష్మీ అంతయ్య



చిట్యాల మెట్రో ఉదయం న్యూస్
యోగా ధ్యానం సాధన ద్వారా సమస్యలు తగ్గి వ్యాధులు దూరమైతాయని మనిషి ఆయుష్షు పెరుగుతుందని చిట్యాల సర్పంచ్ తవటం లక్ష్మీ అంతయ్య అన్నారు గత మూడు రోజులుగా చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శ్రీరామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ట్రైనర్స్ చెరుకుపల్లి రవీందర్ మాధవి గార్లు నిర్వహించిన యోగా ద్యానోత్సవ శిక్షణ శిబిరం ముగింపు సమావేశం బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ సర్పంచ్ లక్ష్మీలు మాట్లాడుతూ మనిషి ధైనందిన జీవితంలో ఎంతో ఉపకరించు యోగ ధ్యానం శిక్షణ శిబిరము చిట్యాలలో ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని ప్రస్తుతమున్న మానసిక ఒత్తిడి లను తట్టుకోవాలంటే ప్రతివారు తప్పనిసరిగా యోగ ధ్యానాన్ని చేయాలని వారు సూచించారు అభ్యాసకులు ప్రతిరోజు తప్పనిసరిగా ఉదయము సాయంత్రము యోగా ధ్యానం చేయడము అలవాటు చేసుకుంటే అనేక సమస్యలు దూరం కావడంతో పాటు వ్యాధులు సైతం వారి దరి చేరవని అన్నారు మరింత మందికి ధ్యానం యోగ చేరే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను వారు కోరారు ఈ సందర్భంగా పలువురు అభ్యాసకులు మాట్లాడుతూ శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ఫుల్నెస్ సంస్థ గత సంవత్సర కాలంగా చేపట్టిన యోగా ద్యానోత్సవం మూలంగా అనేక ప్రయోజనాలను పొందడం జరిగిందని వారు తెలిపారు ప్రశాంతమైన జీవితాన్ని గడపాలంటే ప్రతి ఒక్కరూ యోగ ధ్యానంపై దృష్టి సారించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుండి అభ్యాసకులు పాల్గొన్నారు.

# నథింగ్ నుంచి 4బి ఫోన్ విడుదల..

- కీలక ఫీచర్లు, ధర వివరాలివి



నథింగ్ నుంచి వచ్చే ఫోన్లకు ప్రత్యేక క్రేజ్ ఉంటుంది. వీటి డిజైన్ ప్రధాన ఆకర్షణ. ఇప్పటికే నథింగ్ నుంచి 4ఏ సహా వివిధ మోడల్ ఫోన్లు విడుదలయ్యాయి. ఇప్పుడు వీటి తర్వాతి వెర్షన్‌గా 4బి పేరుతో కొత్త ఫోన్ విడుదల చేసింది నథింగ్. ఇది బి సిరీస్‌లో వస్తున్న తొలి నథింగ్ మొబైల్ ఫోన్. ఇందులోనే ఐపీఎల్ టీం అయిన ఆర్సీబీ ఫ్యాన్స్ కోసం నథింగ్ 4బి ఆర్సీబీ ఎడిషన్‌ను కూడా తీసుకొచ్చింది. ఈ మోడల్ మాత్రం ప్రస్తుతం బెంగళూరులోని నథింగ్ స్టోర్‌లో మాత్రమే అందుబాటులో ఉంది. భవిష్యత్తులో ముంబై ఇండియన్స్ వంటి ఇతర టీంల ఎడిషన్స్ కూడా వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. జూలై 14 నుంచి ఫ్లిప్‌కార్ట్‌తోపాటు వివిధ రిటైల్ స్టోర్లలో అందుబాటులో ఉంటుంది. ఆర్సీబీ ఎడిషన్ మాత్రం జూలై 7 నుంచి బెంగళూరు స్టోర్లలో మాత్రమే ఉంటుంది. నథింగ్ 4బిలోని ఫీచర్లివే. 6.77 అంగుళాల సూపర్ అమోలెడ్ డిస్‌ప్లే, 120 హెర్జ్ రిఫ్రెష్‌రేట్, క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 6 జనరేషన్ 4 చిప్‌సెట్, గ్లైఫ్‌బార్ ఇంటర్‌ఫేస్, ఆండ్రాయిడ్ 16 విత్ నథింగ్ 4.1 ఓఎస్, ఏఐ పవర్డ్ ఫీచర్స్, ఇన్‌డిస్‌ప్లే ఫింగర్‌ప్రింట్ సెన్సర్, 6,000 ఎంఏహెచ్ బ్యాటరీ, ఫాస్ట్ ఛార్జింగ్ ఫీచర్, 1,200 ఛార్జింగ్ సైకిల్స్ హెల్త్, 27 నిమిషాల్లోనే 50 శాతం ఛార్జింగ్, 80 నిమిషాల్లో ఫుల్ ఛార్జింగ్, 50ఎంపీ సామ్‌సంగ్ మెయిన్ కెమెరా౦8ఎంపీ అల్ట్రావైడ్ కెమెరా, 16ఎంపీ సెల్ఫీ కెమెరా, ఐపీ64 రేటింగ్, 8జీబీ౦128జీబీ, 8జీబీ౦256జీబీ వంటి ఫీచర్లున్నాయి. ధరలు రూ. 34,999/రూ.38,999. అయితే, వివిధ డిస్కౌంట్లు, బ్యాంక్ ఆఫర్లతో రూ.29,999/రూ. 33,699లకు పొందవచ్చు. బ్లాక్, వైట్, బ్లూ కలర్స్‌లో లభ్యం.

# అనంతారం రామాలయంలో అర్ధరాత్రి హుండీ చోరీ..

- దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు
- నూతన రామాలయాన్ని టార్గెట్ చేసిన దొంగలు.. ఫింగర్‌ప్రింట్ బృందంతో విచారణ
- హుండీ పగులగొట్టి నగదు అపహరణ.. నిందితుల కోసం గాలిస్తున్న కరకగూడెం పోలీసులు..






కరకగూడెం, జులై 8 ( ఉదయం ) రిపోర్టర్ సారిక : అనంతారం రామాలయంలో హుండీ చోరీ.. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని అనంతారం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు హుండీని పగులగొట్టి అందులోని నగదును అపహరించిన ఘటన చోటుచేసుకుంది. ఉదయం ఆలయానికి వచ్చిన గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు హుండీ పగిలి ఉండటాన్ని గమనించి వెంటనే కరకగూడెం పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం కొత్తగూడెం నుంచి ఫింగర్‌ప్రింట్ నిపుణుల బృందాన్ని రప్పించి ఆధారాలు సేకరించారు. ఆలయ పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించే దిశగా దర్యాప్తు చేపట్టారు. ఆలయంలో జరిగిన ఈ చోరీ ఘటన స్థానిక గ్రామస్తులను ఆందోళనకు గురిచేసింది. నిందితులను త్వరితగతిన గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పోలీసులను కోరారు...

# ఇరాన్‌పై ట్రంప్ వ్యాఖ్యల ఎఫెక్ట్..

- స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్టర్ల సంపద రూ.4 లక్షల కోట్లు ఆవిరి..!



దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ భారీగా పతనమయ్యాయి. పెరుగుతున్న ముడిచమురు ధరలు, బలహీనమైన అంతర్జాతీయ సంకేతాలు, కొత్తగా తలెత్తిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఇన్వెస్టర్ల సెంటిమెంట్ తీవ్రంగా దెబ్బతింది. ఫలితంగా సెన్సెక్స్ , నిఫ్టీ సూచీలు రెండు శాతానికి పైగా పతనమయ్యాయి. ఇవాళ్టి ట్రేడింగ్ రెండో సెషన్‌లో మార్కెట్ల పతనం మరింత వేగవంతమైంది. ఇరాన్‌తో తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం 'ముగిసిపోయింది' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో మార్కెట్లలో అమ్మకాల సునామీ వచ్చింది. పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు పెరుగుతాయనే ఆందోళనలు, ప్రపంచ ఇంధన సరఫరాలపై దాని ప్రభావం గురించిన భయాలు ఇన్వెస్టర్లను అమ్మకాలవైపు నడిపించాయి. మధ్యాహ్నం ట్రేడింగ్‌లో నిఫ్టీ దాదాపు 500 పాయింట్లు పడిపోగా, సెన్సెక్స్ 1,600 పాయింట్లకు పైగా నష్టపోయింది. దాదాపు అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. నిఫ్టీ 50లోని 50 కంపెనీలకుగాను 45 నష్టాల్లో ట్రేడయ్యాయి. ఈ తీవ్రమైన నష్టాల కారణంగా ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.4 లక్షల కోట్లు ఆవిరైంది. బీఎస్ఈలో లిస్టయిన కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.476 లక్షల కోట్లు దిగువకు పడిపోయింది. అంతకుముందు ఉదయం సెషన్‌లోనే మార్కెట్లు నష్టాలతో ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ 364 పాయింట్ల నష్టంతో 77,816 వద్ద, నిఫ్టీ 139 పాయింట్ల నష్టంతో 24,259 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ ఆయిల్ & గ్యాస్ సూచీ అత్యధికంగా నష్టపోయింది. దీనితోపాటు మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, రియల్టీ, మెటల్, ఆటో, ఎఫ్ఎంసీజీ రంగాలు కూడా నష్టాలను చవిచూశాయి.

# అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు మళ్లీ తారాస్థాయికి..

- భగ్గుమన్న ముడిచమురు ధరలు



అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు మరోసారి తారాస్థాయికి చేరాయి. దాంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇక ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేయడంతో ఇవాళ చమురు ధరలు ఆరు శాతానికిపైగా ఎగబాకాయి. పశ్చిమాసియా నుంచి ఇంధన సరఫరాపై నెలకొన్న ఆందోళనలే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచింది. అంతర్జాతీయ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 6.52 శాతం (4.69 డాలర్లు) పెరిగి బ్యారెల్‌కు దాదాపు 80 డాలర్ల వద్దకు చేరింది. అదేవిధంగా అమెరికా బెంచ్‌మార్క్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ ధర కూడా 6 శాతం (4.85 డాలర్లు) పెరిగి బ్యారెల్‌కు 75 డాలర్ల సమీపంలో ట్రేడయ్యింది. ఓ అంతర్జాతీయ మీడియా సంస్థ తన కథనంలో ఈ వివరాలను వెల్లడించింది. టర్కీలోని అంకారాలో జరుగుతున్న నాటో సదస్సు సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. హార్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులకు ప్రతిగా తమ సైన్యం రాత్రికిరాత్రి ఇరాన్‌పై కొత్త దాడులు చేసిందని ఆయన తెలిపారు. "నా వరకు ఇరాన్‌తో ఒప్పందం ముగిసిపోయింది. వాళ్లతో ఇకపై చర్చలు జరపను. వాళ్లు రోగగ్రస్తులు, హింసావాదులు. అణుబాంబు దొరికితే దాన్ని వాడటానికి కూడా వెనుకాడరు. వాళ్లతో చర్చలు జరపడం అంటే సమయం వృథా చేసుకోవడమే. వాళ్లు అబద్ధాల కోరులు" అంటూ ఇరాన్ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ పరిణామం భారత మార్కెట్లపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపింది. ముడి చమురు ధరల పెరుగుదలతో మధ్యాహ్నం 3 గంటల సమయానికి సెన్సెక్స్ 1,900 పాయింట్లు (2 శాతానికి పైగా) నష్టపోయి 76,259 వద్ద ట్రేడ్ అయింది. నిఫ్టీ కూడా దాదాపు 600 పాయింట్లు పతనమై 23,805 వద్ద నిలిచింది.

# ఈపీఎఫ్‌వో ఖాతాదారులకు గుడ్‌న్యూస్..

- ప్రారంభమైన వడ్డీ చెల్లింపు.. ఇలా చెక్ చేసుకోండి



ఈపీఎఫ్‌వో ఖాతాదారులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వడ్డీ చెల్లింపు ప్రారంభమైంది. ఈపీఎఫ్ లబ్ధిదారులకు 8.25 శాతం వడ్డీని సంస్థ చెల్లిస్తోంది. ఈ పాటికే కొందరి ఖాతాల్లోకి వడ్డీ జమ అయింది. దశలవారీగా ఈ వడ్డీ చెల్లింపు జరుగుతున్నట్లు ఈపీఎఫ్‌వో సంస్థ తెలిపింది. దాదాపు 8 కోట్ల మంది లబ్ధిదారులకు ఈ వడ్డీ జమకానుంది. ఖాతాదారులకు దీనికి సంబంధించిన జమ అయిన నగదును తమ ఖాతాల్లో చూసుకోవచ్చు. అయితే, అందరికీ జమ కావడానికి కాస్త సమయం పడుతుందని సంస్థ తెలిపింది. వార్షిక వడ్డీ 8.25 శాతం చెల్లించాలని సంస్థ.. ఫీల్డ్ ఆఫీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఇది 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వడ్డీ. ఒకవేళ ఎవరి ఖాతాలో అయినా వడ్డీ జమకాకుంటే కంగారు పడాల్సిన అవసరం లేదని, దశలవారీగా జమ అవుతుందని వివరించింది. వడ్డీ జమ అయిన తర్వాత తమ కార్పస్‌లో పెరిగిన నగదును చూసుకోవచ్చు. ఖాతాదారులు తమ వడ్డీ, బ్యాలెన్స్ వివరాల్ని ఇలా చెక్ చేసుకోవచ్చు. యూఏఎన్ నెంబర్, పాస్‌వర్డ్ ద్వారా ఈపీఎఫ్‌వో మెంబర్ పాస్‌బుక్ పోర్టల్‌లోకి లాగిన్ అయ్యి వివరాలు తెలుసుకోవచ్చు. అలాగే, ఉమాంగ్ యాప్ ద్వారా పాస్‌బుక్ సెక్షన్‌లోకి వెళ్లి బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. ఈపీఎఫ్‌వో బ్యాలెన్స్ చెక్ చేసుకోవడానికి మిస్డ్ కాల్ అలర్ట్ కూడా ఉంది. ఖాతాదారులు తమ రిజిస్టర్డ్ మొబైల్ ద్వారా 9966044425 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా ఎస్ఎంఎస్ రూపంలో బ్యాలెన్స్ సమాచారం అందుతుంది. అలాగే, 7738299899 నెంబర్‌కు రిజిస్టర్డ్ మొబైల్ నుంచి EPFOHO UAN అని మెసేజ్ పంపడం ద్వారా కూడా బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. అయితే, దీనికోసం ముందుగా యూఏఎన్ నెంబర్‌ను పాన్, ఆధార్, బ్యాంక్ అకౌంట్ వంటి వివరాలతో లింక్ చేసుకుని ఉండాలి. ఈపీఎఫ్‌వోలో వడ్డీ జమ కావడం ఆలస్యమైనంత మాత్రాన తుది బ్యాలెన్స్‌లో తేడా ఉండదని నిపుణులు అంటున్నారు. మరోవైపు ఈపీఎఫ్‌వో ఇప్పుడు తన పోర్టల్‌ను కొత్తగా అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిందే.

# ఉదయం కవితోదయం

# సాహితీ కవనం

## చేదు నిజాలు...!

9581419999
ఉదయం జాతీయ తెలుగు దిన పత్రిక
WWW.METROUDYAM.COM

నమ్మించి
నట్టేట ముంచి
ఆదరణ ముసుగులో
ఆంక్షల వలలో
అవకాశాలు తుంచుతూ
నిదానంగా ముంచుతూ
భయాన్ని పెంచుతూ
గోస పెడుతూ
నిర్బంధాన్ని నిదానంగా
నిస్సందేహంగా
నిస్సంకోచంగా
నిర్మొహమాటంగా
నడిపిస్తూ
మెల్లగా ఆడిస్తూ
ఒక్కసారిగా జడిపిస్తూ
నవ్వుల కోపాన్ని
నమ్మించే మోసాన్ని
నియంత్రణ లోకాన్ని
చూపిస్తూ
హింసను ప్రేమగా
ఆప్యాయంగా
అనూహ్యంగా కలిగిస్తూ
ఒక్కసారిగా గొంతునొక్కే
నటనా దురందరులకు
అహో!
ఎంత సాహసమో
ఎంత ఆనందమో.!





యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక
కార్యదర్శి
ఇల్లందు,
భద్రాద్రి
కొత్తగూడెం.

## కాలం కలిసి రాలేదు

9581419999
ఉదయం జాతీయ తెలుగు దిన పత్రిక
WWW.METROUDYAM.COM


మనిషి జీవితానికి
జననము ఒక్కసారే
మరణము ఒక్కసారే
మనిషి జీవన ప్రయాణంలో
ప్రేమ అనేది ఒకరి మీదనే
పుడుతుంది,ఒక్కసారే పుడుతుంది
జీవితంలో మరపురాని
మరచిపోలేని
ఓ...మధుర జ్ఞాపకము ఈ ప్రేమ
మరచిపోవడానికి నా....ప్రేమ
నిద్రలో కల లాంటిది కాదు
అలా వచ్చి ఇలా పోవడానికి
సముద్రంలో అల లాంటిది
నిరంతరం కదులుతూనే
ఉంటుంది
ఆ జ్ఞాపకం మనసు నదిలో
ఎప్పటికీ మెదులుతూనే
ఉంటుంది
ఆకాశమంత ఎత్తులో
నిన్ను మదిలో ఊహించుకుంటే
నన్ను అథ:పాతాళానికి తొక్కేశావు
మరచిన జ్ఞాపకాలను మళ్లీ
గుర్తు రానీయకు ప్రియా....!
బంధాన్ని వద్దనుకుని వెళ్ళావు
బంధుత్వాలు ఎందుకు చెప్పు...!
చేతి గీత బాగాలేదో......!
నుదుటి రాత బాగోలేదో...!
"కాలం" "నా" వెంట "కలిసి"
రాలేదు
ముచ్చటగా మూడు ముళ్ళ
బంధం నట్టేట ముంచేసింది
అడుగు లో అడుగు వేయలేక
ఏడడుగుల అనుబంధం
ఎక్కిరించి వెళ్లి పోయింది
సారీ... ఓ....కుమారీ
మళ్లీ చెబుతున్నా మరచిన
ఆ జ్ఞాపకాలను గుర్తు చేయకు



పేరు:తాటి.శ్రీకృష్ణ
ఊరు:చాగలమర్రి

## " దొంగ రవాణా,చీకటి దృక్కోణం"

### వనరుల దోపిడి,శ్రమ దోపిడి శిక్ష



-చట్ట విరుద్ధంగా, రహస్యంగా, మోసపూరిత వ్యాపారాన్ని లేదా వర్తకాన్ని దొంగ వాణిజ్యం అనవచ్చు,
-అక్రమ వ్యాపారం లేదా స్మగ్లింగ్ అంటారు,
-ఇది చీకటి దృక్కోణం,పన్నులు ఎగవేత,చట్ట నిషేధిత,వస్తువులను బ్లాక్ మార్కెట్ అనవచ్చు,
-చట్ట విరుద్ధంగా, అనుమతించని, సరిహద్దులు దాటించి,వస్తువులను దిగుమతి లేక ఎగుమతి చేయడం,
-అనుకూల,ప్రతికూల చెల్లింపుల శేషంలో ఉన్న మిగులు లేదా లోటు ద్వారా,మారువర్తకం కూడా చేస్తారు,
-ప్రభుత్వం నిషేధించిన వస్తువులను,లేదానకిలీ దొంగ వస్తువులను విక్రయించుట,
-వస్తువులకు కృత్రిమ గిరాకీ సృష్టించడం,తద్వారా, అధిక ధరలకు అమ్ముతా రు,
-నిషేధిత వస్తువులు,డ్రగ్స్,ఆయుధాలు,వన్యప్రాణులు, అవయువాలను రహస్యంగా రవాణా చేసి అమ్మడం,
-బంగారం,ఎలక్ట్రానిక్ వస్తువులపై,కస్టమ్స్ సుంకం కట్టకుండా,సరిహద్దులు దాటించడం,
-వేరే కంపెనీలు పేర్లతో నకిలీదుస్తులు, ఎలక్ట్రానిక్ పరికరాల విక్రయించు,
-ప్రామాణీకరణ లేని ఓషదాలను మార్కెట్లక విడుదల చేసి ఆరోగ్యానికి ముప్పు తెచ్చే ప్రక్రియ,
-కాపీరైట్ ఉన్న సినిమాలు,పుస్తకాలు ను అనుమతిలేకుండా అమ్ముట,
-వస్తువులను గిడ్డంగిలో నిల్వచేసి,కృత్రిమ డిమాండ్ సృష్టిస్తుంచి,కొరత ద్వారా అధిక ధరలుకు అమ్మడం,
-నిషేధిత,అక్రమ వస్తువులను ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అమ్మడం,
-వన్యప్రాణుల అవయవాలు,ఏనుగు దంతాలు,పులిచర్మం రవాణ చేసి అమ్మడం,
-సిగరెట్లు,మద్యం వస్తువులపై పన్నులు ఎగవేత,దొంగ రసీదులు,
-మహిళలు, పిల్లలును బలవంతంగా వేరే ప్రాంతాలకు తరలించి,శ్రమ దోపిడి,వ్యభిచారం లోనికి దింపడం,
-అనుమతి లేకుండా అడవుల్లో ఎర్ర చందనం నరకడం, ఇసుక,ఖనిజాలను దొంగతనంగా తవ్వడం,
-సైబర్ నేరాలు,డిజిటల్ దొంగతనం, పైరసీ, ఆన్లైన్ మోసపూరిత వ్యాపారాలు,
-డ్రగ్స్ మరియు నిషేధిత మందుల రవాణా,మత్తు పదార్థాల వ్యాపారానికి చీణూాూాజు క్రింద శిక్షలు,
-చిన్న మొత్తంలో దొరికితే,ఆరునెలలు నుండి1 సంవత్సరం వరకు కటిన జైలు,శిక్ష 10000 నుండి 20000 రూపాయల వరకు జరిమానా,
-పెద్ద మొత్తంలో దొరికితే పది నుండి ఇరవై సంవత్సరాలు, కటినా జైలు,లక్ష నుండి రెండు లక్షల వరకు జరిమానా,
-మళ్ళీ అదే నేరం చేస్తే,మరణశిక్ష కూడా విధించవచ్చు,
-ఎర్ర చందనం,వన్యప్రాణుల స్మగ్లింగ్ ఏ.పీ.ఫారెస్ట్ యాక్ట్ క్రింద మొదటి సరిపట్టుబడితే,ఐదు సంవత్సరాల జైలు,మూడు లక్షలు జరిమానా,
-రెండోసారి అలవాటుగా చేస్తే,7-10 సంవత్సరాలజైలు,5-10లక్షలు జరిమానా విధింపు,నాన్ బెయిలబుల్ కేసు,
-మానవ అక్రమ రవాణా,మైనర్లు రవాణా జరిగితే శ్రమదోపిడి కింద 7 సంవత్సరాల జీవిత ఖైదు,భారీ జరిమానా,
-నకిలీ వస్తువులు,పైరసీ, బ్రాండెడ్ వస్తువులు పేరిట నకిలీవి అమ్మితే,×చీజుూాజుజ-ుఖూూా ాౕ=ూాజుౕ =×+ఋూ క్రింద నేరం,6నెలలు నుండి-3 సంవతరాలు శిక్ష, 50000-రెండు లక్షలు జరిమానా,
-పన్ను ఎగవేత,దొంగ విదేశీ వస్తువుల రవాణ జరిపితే,వస్తువుల విలువను బట్టి,ఏడు సంవత్సరాల జైలు శిక్ష,వాహనాలు ప్రభుత్వ స్వాధీనం...



-చందు ఆంజనేయులు, విశ్రాంత ప్రాచార్యులు, సామాజిక విశ్లేషకులు,

## కొన్ని సార్లు మౌనం నేరమే!

9581419999
ఉదయం జాతీయ తెలుగు దిన పత్రిక
WWW.METROUDYAM.COM

వాస్తవానికి కొన్ని సందర్భాలలో మౌనం, శుభకరం.
వాదనలు పెరిగినప్పుడు మౌనం కన్నా లేదు, హితం.
మాటలు కలుపుతాయి, మానవ సంబంధాలను.
కానీ మౌనం నిలబెడుతుంది, అదే మానవ సంబంధాలను.
గాయపడ్డ మనసులకు మౌనం, ఒక మంచి లేపనం.
మనసు భారమైనప్పుడు మాటలు వేదనను తగ్గిస్తాయి.
మానవుని మౌనము కూడా ఒక రకమైన మేలి తపస్సు.
మౌనం పెంచగలదు, మానవుల మనో కాయముల తేజస్సు.
కానీ మానవతా ధర్మం ముందు ఏదీకాదు , అధికం.
దానవత, మానవత నెత్తికి అణిచివేస్తున్నప్పుడు ప్రశ్నించాలి.
ఒకరు తప్పుదారి లోన పయనిస్తున్నప్పుడు మీరు హితవు పలకాలి.
సత్యం నిండిన పలుకు, వాస్తవానికి సజ్జనుని శ్వాస మూలము.
ఒక ధర్మాన్ని నిలబెట్టవలసిన సమయం, నీ కనీసపు కర్తవ్యం.
కంటి ఎదుట నేరం జరిగినప్పుడు, నీ మౌనం తప్పనిసరిగా నేరమే.
నీ నోటి నుండి ఒక మాట కొందరికి హితమైనప్పుడు నోరు తెరవాలి.
నీ నోటి వెంట మాటే మంత్రమై పలకాలి.
సార్థక జీవిక కావాలి.
దయ కరుణ లేకుండా మౌనాన్ని ఆశ్రయించటం, అవుతుంది పిరికితనం.
పక్కవాడికి అన్యాయం జరిగినప్పుడు నీవు ఆశ్రయిస్తే మౌనాన్ని,
అన్యాయం నీవద్దకు వచ్చినప్పుడు, ఎవరూ పట్టించుకోరు నీ గాయాన్ని.
మౌనం కొన్నిసార్లు తప్పిస్తుంది సమస్యలను. కొన్నిసార్లు అది నేరమే.



రచన: ముక్కా సత్యనారాయణ
పెనుగంచిప్రోలు, ఎన్టీఆర్ జిల్లా

## మనిషి జీవితం

9581419999
ఉదయం జాతీయ తెలుగు దిన పత్రిక
WWW.METROUDYAM.COM

కొన్నిసార్లు మనిషి జీవితం
బ్రతకలేనంత భారమైన
కష్ట నష్టాలను ఇస్తుంది
అలాగే చావకుండా
ఉండేందుకు
వదులుకోలేని బంధాలను,
విడిచిపెట్టలేని బాధ్యతలను
కూడా ఇస్తుంది.
కన్నీరు కళ్లలో నిండినా
నవ్వు పెదవులపై నిలవాల్సిందే.
గుండె వెయ్యి ముక్కలైనా
అడుగు మాత్రం ఆగకూడదు.
మనసు అలసిపోయినా
కాలం మాత్రం అలసిపోదు.
ఎదురు గాలి బలంగా వీచినా
దీపంలా వెలగడమే జీవితం.
పడిపోవడం ఓటమి కాదు,
లేవడానికి కారణం
మిగలకపోవడమే ఓటమి.
కొన్ని గాయాలు
మందులతో కాదు,
కాలంతో మాత్రమే
మానుతాయి.
కొన్ని బాధలు
పంచుకుంటే తగ్గవు,
భరిస్తేనే బలం నేర్పుతాయి.
మన కోసం ఎదురుచూసే కళ్లే
మన ఊపిరికి అసలు కారణం.
మన భుజాలపై ఉన్న బాధ్యతలే
మన అడుగులకు ధైర్యం.
అందుకే...
జీవితం ఎంత భారమైనా
విరిగిపోవద్దు.
నీ కోసం కాదు...
నిన్ను నమ్ముకున్న వారి కోసం
అయినా
ధైర్యంగా బ్రతుకు.
ఎందుకంటే...
నీ కథ ఇంకా పూర్తికాలేదు.



రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు. చరవాణి : 9866179385

## ఇల్లు

9581419999
ఉదయం జాతీయ తెలుగు దిన పత్రిక
WWW.METROUDYAM.COM

ప్రపంచాన్ని చుట్టివచ్చినా,
దేశ విదేశాలన్నీ చూసివచ్చినా,
ఎన్ని శిఖరాలు అధిరోహించినా,
ఎన్ని అద్భుతాలు ఆస్వాదించినా,

ఇంటి గుమ్మం కనిపించిన క్షణంలో
మనసు పొందే ఆనందానికి
ఈ భూమిపై సాటి లేదు.

ఎందుకంటే.....
ఇల్లు అంటే ఇటుకలతో కట్టిన గోడలు కాదు.
మనసుకు మమతను పంచే ఆలయం.
అలసిన అడుగులకు ఆసరా.
ఆరాటపడే హృదయానికి ఓదార్పు.

ప్రయాణం ఎంత అందమైనదైనా,
పరాయి నేల ఎంత ఆహ్లాదకరమైనదైనా,
రాత్రి నిశ్శబ్దంలో
మనసు వెతికేది ఒక్కటే.
అదే మన ఇల్లు.
అక్కడి గాలి పరిమళమే
వేరు.
అక్కడి నిద్ర ప్రశాంతతే వేరు.
అక్కడి అనుబంధాలే అసలైన
సంపద.


అందుకే.....
ఇల్లు ఒక నివాసం కాదు,
ప్రేమకు చిరునామా.

ఇల్లు ఒక భవనం కాదు,
ప్రశాంతికి నిలయం.

ఇల్లు ఒక చిరునామా కాదు,
ప్రతి మనిషి హృదయంలోని స్వర్గం.

అది కేవలం వారసత్వపు ఆస్తి కాదు,
తరతరాల జ్ఞాపకాలను దాచుకున్న పొదరిల్లు.

అది పూర్వీకుల ఆశీస్సుల ప్రతిరూపం,
మన బాల్యపు నవ్వుల నిలయం,
మన కలలకు ఊయల,
మన జీవితానికి శాశ్వత చిరునామా.



రామడుగు వేణుగోపాల్
దోహా,ఖతార్ (మంథని)

## అరుణోదయ కిరణాలు..!

9581419999
ఉదయం జాతీయ తెలుగు దిన పత్రిక
WWW.METROUDYAM.COM

అక్షర తోరణాలు...!

అరుణోదయ కిరణాలు ---
ఆకాశ గర్భాన ఆశల
అరచేతిని తెరిచే వెలుగుబాటలు
అక్షర తోరణాలు ---
అంతరంగ గుమ్మాన ఆనందాన్ని
ఆహ్వానించే కవితామాలలు॥

ఆశల కిరణాలు ---
అంధకార అంచులపై
ఉదయ కాలపు ఉత్సాహరేఖలు
ఆకలి మరణాలు ---
అన్నం లేని కన్నీటి గడపలపై
ఆర్తనాదం రాసే వేదనలు॥

అనురాగ కిరణాలు ---
ఆత్మల మధ్య ఆప్యాయతను
ఆవిష్కరించే వెచ్చని వెన్నెలలు
అనుభవాల ఆభరణాలు ---
జీవితపు గుండెలపై తీపి జ్ఞాపకాల్ని
జతచేసే మల్లెల మాలలు॥

వేద కిరణాలు ---
విశ్వవీధుల్లో ధర్మదీపాన్ని
వెలిగించే జ్ఞాన జ్యోతులు
శ్రీహరి చరణాలు ---
శరణాగతి హృదయాల్లో
శాంతి పరిమళం చల్లే పుణ్యపదాలు॥

వెలుగు కిరణాలు ---
వెలిసిన మనసులపై విశ్వాసాన్ని
విరజిమ్మే జ్యోతిర్మాలలు;
తెలుగు తోరణాలు ---
తేనెలొలికే తల్లి భాషకు
తిలకమయ్యే అక్షరవల్లులు॥

మమతల కిరణాలు ---
మనుషుల మధ్య
మధురమైన
బంధాల్ని బలపరిచే
బంగారు వెలుగులు
మంగళ తోరణాలు ---
ముంగిట మానవత్వాన్ని నిలిపే
శుభసూచక పచ్చని హారాలు॥

కలల కిరణాలు ---
కనురెప్పల గడపపై కాంతి
పూలను కురిపించే
ఇంద్రధనుస్సులు
అలల తోరణాలు ---
సముద్ర హృదయంలో సంగీత
తరంగాలను అల్లే సజీవ
స్వప్నాలు॥

విజ్ఞాన కిరణాలు ---
విద్యా మార్గాల్లో విచక్షణను
వెలిగించే విజేత దీపాలు;
విజయ తోరణాలు ---
విరమించని ప్రయత్నాలకు
గుమ్మాన కట్టే గౌరవ హారాలు॥

అక్షర తోరణమంటే ---
పదాలను పేర్చిన పంక్తులు కాదు
మనసుల ముంగిట మంగళకరంగా
వేలాడే
మానవత్వ స్వాగతమాలు॥

జయీభవ విజయీభవ ---
జ్ఞాన దీప్తితో జనజీవనాన్ని వెలిగించు...
అక్షర తోరణాలతో ఆశల ఆవరణం
అల్లుతూ సాహిత్య సౌరభం
ప్రపంచమంతా
పరుచు॥



రచన:కవి రత్నసాహిత్య ధీర,హస్య కవి భూషణ్, పోలయ్య
కూకట్లపల్లి అత్తాపూర్
హైదరాబాద్

# చిత్రోదయం

## టీమిండియా పేస్ బౌలర్ల వైఫల్యం



టీమిండియా పేస్ బౌలర్ల వైఫల్యం వెనుక ప్రధాన కారణం స్ట్రాటజీ లోపమే. బౌలర్లందరూ కేవలం వికెట్ల కోసం ఎటాకింగ్ లెంగ్త్‌లోనే బౌలింగ్ చేస్తుండటంతో, పరుగులను కట్టడి చేసి ప్రెజర్ పెంచే 'యాంకర్' రోల్ కరువైంది. ఇదే విషయాన్ని ఓ మాజీ దిగ్గజం తీవ్రంగా తప్పుబట్టారు.క్రీజులో ఉన్న బ్యాటర్‌ను కట్టడి చేసి, ప్రెజర్ పెంచడం బౌలింగ్ బేసిక్ రూల్. కానీ ప్రస్తుత టీమిండియా పేసర్ల మైండ్‌సెట్ పూర్తిగా మారిపోయినట్లు కనిపిస్తోంది. చేతికి బంతి రాగానే వికెట్ తీసేయాలన్న కక్కుర్తే వారి కొంపముంచుతోంది. న్యూస్18 తాజా కథనం ప్రకారం, భారత బౌలర్ల తీరుపై ఓ మాజీ క్రికెట్ దిగ్గజం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'అందరూ ఎటాక్ చేయడానికే చూస్తే పరుగులను ఆపేది ఎవరు?' అన్న ఆయన ప్రశ్న ఇప్పుడు క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఒక బౌలింగ్ యూనిట్ సక్సెస్ కావాలంటే అందులో వేరియేషన్స్ ఉండాలి. ఒకప్పుడు జహీర్ ఖాన్ లాంటి బౌలర్లు ఒక ఎండ్‌లో వికెట్ల కోసం ఎటాక్ చేస్తుంటే, మునాఫ్ పటేల్ లాంటి వారు మరో ఎండ్‌లో పరుగులను కట్టడి చేసేవారు. ఒకరు కట్టడి చేస్తేనే, మరొకరికి వికెట్లు దక్కుతాయి. కానీ ప్రస్తుత భారత పేస్ దళంలో ప్రతి ఒక్కరూ 'స్ట్రైక్ బౌలర్' అవ్వాలనే ఆరాటపడుతున్నారు. కొత్త స్పీడ్ గన్ అశోక్ శర్మ లాంటి కుర్రాళ్లపై వస్తున్న అంచనాలు గమనిస్తే, కేవలం పేస్ మాత్రమే ముఖ్యమన్నట్లుగా వాతావరణం మారిపోయింది. లైన్ అండ్ లెంగ్త్ గాలికి వదిలేసి, బౌన్సర్లు, యార్కర్ల పేరుతో ధారాళంగా పరుగులు సమర్పించుకుంటున్నారు. తెరవెనుక జరుగుతున్న ఈ పరిణామాలను ఇండియా హెరాల్డ్ పాఠకుల కోసం డీకోడ్ చేస్తోంది. అసలు ఈ 'ఎటాకింగ్ ప్లాన్' ఎవరిది? కెప్టెన్‌దా? బౌలింగ్ కోచ్‌దా? లేక బౌలర్లు తమ సొంత నిర్ణయాలతో చెలరేగుతున్నారా? ప్రతి బంతికి వికెట్ తీయాలనే ప్రెజర్ బౌలర్లపై స్పష్టంగా కనిపిస్తోంది. డాట్ బాల్స్ వేసి బ్యాటర్‌ను విసిగించే సహనం ప్రస్తుత పేసర్లలో కరువైంది. మేనేజ్‌మెంట్ వైపు నుంచి బౌలర్లకు స్పష్టమైన రోల్స్ ఇవ్వకపోవడమే ఈ గందరగోళానికి కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. వికెట్లు తీయడం మ్యాచ్‌లు గెలిపిస్తుంది నిజమే.. కానీ పరుగులు ఇవ్వకుండా కట్టడి చేయడం టోర్నమెంట్లు గెలిపిస్తుంది. టీమిండియా మేనేజ్‌మెంట్ తమ బౌలర్లకు స్పష్టమైన రోల్స్ కేటాయించాల్సిన సమయం ఆసన్నమైంది. ఎటాక్, డిఫెన్స్ మధ్య సరైన బ్యాలెన్స్ లేకపోతే రాబోయే మెగా టోర్నీల్లోనూ టీమిండియాకు భంగపాటు తప్పదు. బౌలింగ్ వ్యూహాల్లో మార్పులు జరుగుతాయా, లేక మళ్లీ పాత తప్పులనే రిపీట్ చేస్తారా అన్నది వేచి చూడాలి.

## ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో శ్రేయస్ అయ్యర్ భారీ జంప్



ఒకపక్క టీమిండియా వరుస పరాజయాలు అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తున్నాయి. మైదానంలో జట్టు సమష్టి వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో సమన్వయ లోపం స్పష్టంగా తెలుస్తోంది. ఇలాంటి గడ్డు కాలంలోనూ భారత ఫ్యాన్స్‌కు ఒక చల్లని కబురు అందింది. తాజాగా విడుదలైన ఐసీసీ మెన్స్ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు, ముఖ్యంగా మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ సాధించిన ప్రగతి ఇప్పుడు క్రీడా వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.జాగ్రన్ (జ్ఞుస్త్రత్ఞుఅ) నివేదిక ప్రకారం.. తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో శ్రేయస్ అయ్యర్ ఏకంగా 425 స్థానాలు ఎగబాకి అందరినీ ఆశ్చర్యపరిచాడు. జట్టు వరుసగా ఓడిపోతున్న సమయంలో ఒక ఆటగాడు ర్యాంకింగ్స్‌లో ఇంత భారీ జంప్ చేయడం సాధారణ విషయం కాదు. మరోవైపు యువ సంచలనాలు ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ కూడా బ్యాటింగ్ జాబితాలో అగ్రస్థానాల్లో కొనసాగుతూ సత్తా చాటుతున్నారు. అయితే, అందరి దృష్టి మాత్రం అయ్యర్ అనూహ్య జంప్ పైనే పడింది.జట్టు ఓడిపోయినా అయ్యర్ ర్యాంక్ ఎలా పెరిగింది? అన్నది ఇప్పుడు సగటు అభిమాని మదిలో మెదులుతున్న ప్రశ్న. ఐసీసీ ర్యాంకింగ్స్ విధానం చాలా సంక్లిష్టమైన అల్గారిథమ్‌పై పనిచేస్తుంది. కేవలం మ్యాచ్ రిజల్ట్‌ను మాత్రమే ఇది పరిగణనలోకి తీసుకోదు. పిచ్ స్వభావం, ప్రత్యర్థి బౌలర్ల నాణ్యత, జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు ఆడిన ఇన్నింగ్స్.. వీటన్నింటికీ అదనపు పాయింట్లు ఇస్తుంది. టాప్ ఆర్డర్ త్వరగా పెవిలియన్ చేరుతున్న సమయంలో శ్రేయస్ అయ్యర్ క్రీజులో నిలబడి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించే బాధ్యత తీసుకున్నాడు. ఇండియా హెరాల్డ్ విశ్లేషణ ప్రకారం.. ఇక్కడే అయ్యర్‌కు ఐసీసీ రేటింగ్స్ కలిసొచ్చాయి. భారీ సెంచరీలు చేయకపోయినా, ప్రెజర్ సిట్యువేషన్‌లో అతను సాధించిన పరుగులు, నిలకడైన స్ట్రైక్ రేట్ అతని రేటింగ్ పాయింట్లను అమాంతం పెంచేశాయి. ఓడిపోయిన మ్యాచ్‌లలో కూడా జట్టు స్కోరులో అతని వ్యక్తిగత కంట్రిబ్యూషన్ గణనీయంగా ఉండటమే ఈ 425 స్థానాల జంప్‌కు ప్రధాన కారణం.

## అప్పుడు మహేశ్‌బాబు స్టార్‌డమ్ గురించి తెలియదు


**హీరోయిన్ కృతిసనన్ సంచలన విషయాలు వెల్లడి**



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుకి ఉన్న క్రేజ్ ఎలాంటిదో బాలీవుడ్ స్టార్ బ్యూటీ కృతి సనన్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన సైకలాజికల్ థ్రిల్లర్ ' నేనొక్కడినే' (2014) సినిమాతోనే కృతి సనన్ వెండితెరకు పరిచయమైన సంగతి తెలిసిందే. ఈ డెబ్యూ మూవీ జ్ఞాపకాలను పంచుకుంటూ, సినిమా ఒప్పుకునే సమయానికి తనకు తెలుగు సినిమాలపై గానీ, మహేష్ బాబు రేంజ్ ఏంటో గానీ పెద్దగా అవగాహన లేదని ఆమె చెప్పారు. తాను హిందీ సినిమాలు చూస్తూ పెరగడం వల్ల మొదట్లో మహేష్ బాబుని కలిసినప్పుడు ఒక నార్మల్ సీనియర్ నటుడిలా చాలా క్యాజువల్‌గా కలిశానని, ఆయనకున్న క్రేజ్ ఏంటో తనకు అప్పుడు తెలియదని అన్నారు. కానీ, ఎప్పుడైతే తాను '1: నేనొక్కడినే' షూటింగ్ సెట్స్‌లోకి అడుగుపెట్టానో, ఆ తర్వాత జరిగిన భారీ ఆడియో లాంచ్ ఈవెంట్‌ను కళ్లారా చూశానో? అప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబు రేంజ్, ఆయనకున్న స్టార్‌డమ్, అబిమానుల్లో ఉన్న విపరీతమైన క్రేజ్ ఏంటో తనకు పూర్తిగా అర్థమైందని కృతి సనన్ వివరించారు.నటనలో ఎలాంటి ముందస్తు శిక్షణ లేకపోయినా డైరెక్టర్ సుకుమార్ తనను నమ్మి ఈ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ ఇచ్చారని, షూటింగ్ లోకేషన్స్ కి వచ్చే జనాల్ని, ముఖ్యంగా థియేటర్లలో జరిగిన ఆడియో ఫంక్షన్‌కు వచ్చిన ఊహించని రద్దీని చూసి తాను షాక్ అయ్యానని ఈ బాలీవుడ్ భామ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 2014 జనవరిలో విడుదలైన ఈ సినిమా పరాజయం పాలవ్వగా.. ప్రస్తుతం బాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా దూసుకుపోతున్న కృతి సనన్, తన కెరీర్ టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో ప్రారంభం కావడం ఎప్పటికీ స్పెషల్ అని సంతోషం వ్యక్తం చేశారు.

## సుకుమార్ స్కూల్ నుంచి మరో దర్శకుడు

**బాబీ దర్శకత్వంలో సిద్దూ జొన్నలగడ్డ**



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సుకుమార్ కేవలం విజయవంతమైన సినిమాలు తెరకెక్కించడమే కాకుండా, ఇండస్ట్రీకి పలువురు ప్రతిభావంతులైన దర్శకులను అందించిన గురువుగా కూడా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన వద్ద శిష్యరికం చేసిన అనేక మంది దర్శకులు ప్రస్తుతం టాలీవుడ్‌లో తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. తాజాగా ఆ జాబితాలోకి మరో కొత్త దర్శకుడు చేరనున్నట్లు సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. తాజా సమాచారం ప్రకారం.. సుకుమార్ సోదరుడి కుమారుడు బాబీ త్వరలో దర్శకుడిగా పరిచయం కానున్నారు. గత కొంతకాలంగా సుకుమార్ వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన బాబీ.. ఆయన సినిమాలతో పాటు పలు ప్రాజెక్ట్‌లలో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఇప్పుడు పూర్తి స్థాయి దర్శకుడిగా తన తొలి చిత్రాన్ని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బాబీ దర్శకత్వంలో రూపొందనున్న తొలి చిత్రంలో యువ హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించే అవకాశాలు ఉన్నట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కథను సిద్ధుకు వినిపించగా, ఆయనకు నచ్చడంతో ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ,



సుకుమార్ క్యాంప్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ కావడం, కథ కూడా నచ్చడంతో సిద్ధు ఈ సినిమాకు అంగీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు సుకుమార్ వద్ద పనిచేసిన శిష్యుల తొలి చిత్రాలు ఎక్కువగా సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లోనే రూపొందాయి. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ బాబీ తొలి సినిమాను కూడా సుకుమార్ నిర్మించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

# క్రీడోదయం

## సంజు శాంసన్ ఫామ్ కోల్పోయాడు

**అందుకే వైభవ్ సూర్యవంశీని జట్టులోకి తీసుకున్నాం**

**టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వెల్లడి**



202 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భారత్ కేవలం 76 పరుగులకే ఆలౌట్ కావడంతో, టీ20 ప్రపంచకప్ 2026 హీరో సంజు శాంసన్‌ను ప్లేయింగ్ ఎలెవన్ నుండి పక్కన పెట్టడంపై పెద్ద ఎత్తున ప్రశ్నలు వెల్లువెత్తాయి. ఈ వివాదాస్పద నిర్ణయంపై గంభీర్ స్పందిస్తూ.. జట్టు ఎంపిక విషయంలో తనకు, సంజు శాంసన్‌కు మధ్య పూర్తి స్పష్టత ఉందని, అయితే ఆ అంతర్గత సంభాషణను తాను బహిర్గతం చేయలేనని స్పష్టం చేశారు. టీ20 ప్రపంచకప్‌లో అద్భుతంగా రాణించిన శాంసన్, ఆ తర్వాత ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల్లో వరుసగా 5, 0, 1 పరుగులకే పరిమితమై ఫామ్ కోల్పోయాడు. అతని స్థానంలో 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని జట్టులోకి తీసుకున్నారు. మొదటి విషయం ఏంటంటే, సంజు శాంసన్‌కు జట్టులో తన పాత్ర గురించి ఎలాంటి స్పష్టత కావాలో, అది నా వైపు నుండి అతనికి ఇప్పటికే అందించబడింది. ఇది పూర్తిగా ఒక ఆటగాడికి, హెడ్ కోచ్‌కు మధ్య జరిగిన వ్యక్తిగత సంభాషణ, ఇది బయటకి రాదు. సంజు విషయంలో మాకు పూర్తి క్లారిటీ ఉంది. భారత్ తరఫున అతను చేసిన ప్రదర్శన అసాధారణమైనది. కానీ, కొన్నిసార్లు ఒక నిర్దిష్ట ఆటగాడి ప్రస్తుత ఫామ్‌ను కూడా మనం పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అతడు ఈ సిరీస్‌లో మళ్లీ ఆడే అవకాశాలు కూడా ఉన్నాయి' అని గంభీర్ స్పష్టం చేశాడు. టీమ్ కాంబినేషన్, ప్రస్తుత ఫామ్, ఫలితాల ఆధారంగానే ఈ మార్పులు చేయాల్సి వచ్చిందని గంభీర్ సమర్థించుకున్నారు. శాంసన్‌కు టీ20 ప్లాన్స్‌లో తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని చెబుతూనే, ప్రస్తుతానికి ఫామ్‌కు ప్రాధాన్యత ఇవ్వక తప్పలేదని కోచ్ తేల్చి చెప్పారు.

## ఈజిప్ట్ కోచ్ సంచలన ఆరోపణలు

మ్యాచ్‌లో చోటుచేసుకున్న కొన్ని వివాదాస్పద అంపైరింగ్ నిర్ణయాలపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రముఖ చెస్ దిగ్గజం గ్యారీ కాస్పరోవ్ సైతం ఈ మ్యాచ్‌లో ఒకే జట్టుకు అనుకూలంగా నిర్ణయాలు ఇచ్చారంటూ ఆరోపించారు. ఈ మ్యాచ్‌లో ఈజిప్ట్ జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాపై 2-0తో అద్భుతమైన ఆధిక్యంలోకి దూసుకెళ్లి, క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించే చారిత్రాత్మక క్షణాలకు చేరువగా వచ్చింది. అయితే ఆఖర్లో అర్జెంటీనా నాటకీయంగా పుంజుకుని 3-2తో మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఈజిప్ట్ ఆటగాడు ముస్తఫా జికో ఒక అద్భుతమైన గోల్ సాధించాడు. అయితే విడియో అసిస్టెంట్ రెఫరీ జోక్యంతో ఆ గోల్‌ను చెల్లనిదిగా ప్రకటించారు. గోల్ కొట్టడానికి కాస్త ముందు జరిగిన మూమెంట్‌లో అర్జెంటీనా ఆటగాడు లిసాండ్రో మార్టినెజ్‌పై ఫౌల్ జరిగిందనే కారణంతో ఆ గోల్‌ను రద్దు చేశారు. అయినప్పటికీ, ఆ తర్వాత జికో మరో గోల్ కొట్టి ఈజిప్ట్ ఆధిక్యాన్ని 2-0కి పెంచాడు. అనంతరం అర్జెంటీనా తరఫున క్రిస్టియన్ రొమెరో, లియోనల్ మెస్సి చెరో గోల్ చేసి స్కోరును 2-2తో సమం చేశారు. అయితే, అర్జెంటీనా తరఫున ఎంజో ఫెర్నాండెజ్ గెలుపు గోల్ కొట్టే తరుణంలో మరో వివాదం రాజుకుంది. అర్జెంటీనా ఆటగాడు అలెక్సిస్ మెక్ అలిస్టర్.. ఈజిప్ట్ ప్లేయర్ హమ్ది ఫాతిని వెనక నుండి లాగినందుకు గాను తమకు పెనాల్టీ ఇచ్చి ఉండాల్సిందని ఈజిప్ట్ వాదించింది. మ్యాచ్ ముగిసిన అనంతరం ఈజిప్ట్ హెడ్ కోచ్ హోసామ్ హసన్ రెఫరీల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రపంచకప్ క్వార్టర్ ఫైనల్స్‌కు వెళ్లకుండా తమ జట్టును "మోసం" చేశారని ఆయన ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మ్యాచ్ జరుగుతున్న సమయంలో హసన్ రెఫరీ ముందు తన చేతులతో "శ" గుర్తును ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. మైదానంలో వర్ణవివక్ష లేదా జాతి వివక్ష జరిగినప్పుడు ఫిఫా నిబంధనల ప్రకారం అధికారికంగా గుర్తును ప్రదర్శిస్తారు. నేను ఈ ఓటమిని దురదృష్టంగా భావించి సరిపెట్టుకోవాలని అనుకోవడం లేదు. ఈ రోజు మేము చాలా అన్యాయంగా మోసపోయాము, తీవ్రమైన వివక్షకు గురయ్యాము" అని హసన్ మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు.

Edited, Published and Owned by Lakshmi Narayana.B and printed at TELANGANA State ,RNI NO: TGTEL/26/A5048 FLAT NO: 103, BRUHAT SUDHATRI NILAYAM, ROAD NO: 4, RISHDOWLA VILLAGE, BALAPUR , KV RANGAREDDY District , TELANGANA State - 500005. Dohil Publications. ROAD NO: 86, JUBILEE HILLS, FILM NAGAR, HYDERABAD, TELANGANA State - 500096. Email.telugudailyudayam.gmail.com, dohilpublications@gmail.com, Web:www.metroudayam.com, Cell: +91-916-000-3999, +91-916-000-4999, +91-916-000-5999.